# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 06, జులై 2023 | 16 పేజీలు


## బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

**రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



2లో...



## హరితహారం లక్ష్యాలను..

# పూర్తి చేయాలి

క్రీడా ప్రాంగణాలు,వైకుంఠధామాలు,బృహత్‌పల్లి ప్రకృతి వనాలు,

రోడ్లు,కెనాల్ వెంట మొక్కలు నాటాలి

జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

2లో...

# పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

**-జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్**



2లో...

కరీంనగర్ ప్రభాతవార్త:

పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ నూలిపురుగుల నివారణ కార్యక్రమం, కీటక జనిత వ్యాధుల పైన జిల్లా సమన్వయ సమావేశంలో జిల్లా ఇంచార్జి




# బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల**

పెగడపల్లి, ప్రభాతవార్త :

బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు అభివృద్ధి పథకాలు అందిస్తున్నాయని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మండలంలోని నామాపూర్, కీచులాటపల్లి గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామాలలో పలు సంఘ నాయకులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారు చెప్పిన సమస్యలను త్వరగా పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజులలో కూడ గ్రామస్తులు అంతా కలిసికట్టుగా ఉండి కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, నందగిరి, నంచర్ల సింగల్‌విండొ చైర్మన్లు కర్ర భాస్కర్ రెడ్డి,



మంత్రి వేణుగోపాల్, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, సర్పంచ్‌లు ఇనుగంఢ్ల కరుణాకర్ రెడ్డి, రాచకొండ స్వప్న ఆనంద్, కోరుకంటి రాజేశ్వర్ రావు, ఉప్పులంచ లక్ష్మన్, గాజుల రాకేష్, ఇస్లావత్ రవినాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, నాయకులు బాలసాని శ్రీనివాస్, వెల్మ సత్యనారాయణ రెడ్డి, కొమురెల్లి, మడిగల తిరుపతి, రమణాకర్, షేక్ షకీల్, సోల్లేటి సంతోష్, రాజశేఖర్ గౌడ్, పెద్ది సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

9వ విడత హరితహారంలో అధికారులకు నిర్దేశించిన లక్ష్యాలను పక్కా ప్రణాళికతో త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఆదేశించారు.బుధవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయాల భవనంలో అదనపు కలెక్టర్ మంద మకరందతో కలిసి క్రీడా ప్రాంగణాలు,వైకుంఠదామాలు,బృహత్‌పల్లి ప్రకృతి వనాలు,సంపద వనాలు మొదలగు అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమ్యూనిటీ ప్లాంటేషన్,గ్రామాల పరిధి ప్రారంభం,ముగింపులో కూడా చెట్లను నాటాలని సూచించారు.విజయవంతంగా 8 విడతలు పూర్తి చేసుకొని ప్రస్తుతం 9 విడుత హరితహారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు.రోడ్లకు ఇరువైపులా 3 లేయర్లు ప్లాంటేషన్ చేయాలని అలాగే గ్రామ పంచాయతీ రివ్యూ తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు.రోడ్లకు ఇరువైపులా నాటే మొక్కలు 2 ఫీట్లకు తగ్గకుండా చూసుకోవాలని లేకుంటే మొక్కలు బ్రతికే అవకాశం ఉండదని కలెక్టర్ తెలిపారు.ఎంపిడివోలు అందరూ గ్రామ పంచాయతీలకు వెళ్లి ప్లాంటేషన్ ఎలా చేయాలని ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు.హరితహారంలో భాగంగా ఇచ్చిన లక్ష్యాలను ఖచ్చితంగా పూర్తి చేయాలని ఎంపిడివోలను కలెక్టర్ ఆదేశించారు.ఎంపిడివోలు,ఎంపిఓలు,సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మొక్కల ప్లాంటేషన్ జరగాలని కలెక్టర్ తెలిపారు.ఒకేసారి మల్లి ప్లాంటేషన్ చేయడం



వల్ల రవాణా ఖర్చు మిగులుతుందని విత్తనాలను తయారు చేసుకోవాలని కలెక్టర్ అన్నారు.మొక్కలు నాటిన తర్వాత అలాగే వదిలేయకుండా ట్రీ గార్డులు ఏర్పాటు చేసి,మొక్కలకు నీరు పోసి వాటిని సంరక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఎర్రమట్టి,ఎరువు చాలా ముఖ్యమని అవి ఖచ్చితంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.చెట్లను ఎలా ప్లాంటేషన్ చేయాలి,ఎలా పెంచాలి,ఎలా కాపాడాలి అని తెలుసా అని ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొక్కలు నాటుటకు ఆస్కారం ఉన్న చోట తప్పకుండా గ్యాప్ లేకుండా నాటాలని ఆమె సూచించారు.క్రీడా ప్రాంగణాలు,వైకుంఠదామాలు విద్యుత్ సౌకర్యం గురించి జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.చేవడుతున్న పనులన్నీ తప్పకుండా తమకు ఎప్పటికప్పుడు రిపోర్ట్ చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేష్,జిల్లా పంచాయతీ అధికారి దేవరాజు,జిల్లా అటవీ అధికారి వెంకటేశ్వర్‌రావు,ఇరిగేషన్ అధికారులు,విద్యుత్ అధికారులు, ఎంపిడివోలు, ఎంపిఓలు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో కుల సంఘ భవనాలకు రూ.15 లక్షలు

**అన్ని కులాల అభివృద్ధికై ప్రభుత్వం కృషి**

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

గొల్లపల్లి,ప్రభాతవార్త :

అన్ని కులాల అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలోని ముదిరాజ్ కుల సంఘ భవనానికి రూ.5 లక్షలు,గంగాదేవిపల్లి గ్రామంలోని మున్నూరుకాపు సంఘ భవనానికి రూ.5 లక్షలు,రెడ్డి కుల సంఘ భవన కాంపౌండ్‌వాల్‌కు రూ.5 లక్షలు,మొత్తంగా రూ.15 లక్షల విలువ గల ప్రొసిడింగ్ కాపీలను ధర్మపురి మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయా కుల సంఘాల అధ్యక్షులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని కులాల అభివృద్ధికై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని,కులాల అభివృద్ధికై కుల వృత్తులను ప్రోత్స హించడం,సంఘ భవనాలు నిర్మించడం,దళితబంధు,బిసిబంధు,రైతుబంధు తదితర సంక్షేమ పథకాల ద్వారా లబ్దిపొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్నారని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాఘవపట్నం సర్పంచ్ రాగం శంకరయ్య,ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య, గంగాదేవిపల్లి సర్పంచ్ బలసాని సుజాత–రాజు, ఉప సర్పంచ్ కాసాని



చంద్రశేఖర్, ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి, రైతుబంధు సమితి డైరెక్టర్ ఒరగంటి అశోక్‌రావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొలకాని జలేందర్, ఉపాధ్యక్షులు ఇండ్ల లచ్చయ్య,కొత్త చంద్రయ్య, బుచ్చయ్య, ఉప్పు రాములు, గంగినేని గోపాల్,బిఆర్ఎస్ నాయయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విధులతోనే మంచి గుర్తింపు

**- జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు**

చందుర్తి, ప్రభాతవార్త :

ఉద్యోగులకు ఉత్తమ సేవలతోనే మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు అన్నారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 13 సంవత్సరాలుగా ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసిన రాజమణి రాయికల్ మండలానికి బదిలీ కాగా చందుర్తి ప్రభుత్వాసుపత్రిలో బుధవారం వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సహజమని, పనిచేసే చోట ఉత్తమ సేవలందించి మంచి గుర్తింపు పొందాలన్నారు. కరోనా మహమ్మారి సమయంలో కూడా రాజమణి ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ఉత్తమ సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా రాజమణి అవార్డు కూడా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు రాజమణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)



కలెక్టర్ గరిమా అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ నులి పురుగుల నివారణ, నియంత్రణలో భాగంగా జూలై 20న అల్బెండజోల్ మాత్రల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మాత్రలు 3 సంవత్సరాలు నుండి 19 సంవత్సరాల పిల్లలకు అందించడం జరుగుతుందని తెలిపారు. 1 సంవత్సరం నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్రను, 2 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ఒక మాత్రను పొడిచేసి ఒక చెంచాడు నీటిలో కలిపి త్రాగించాలని, 03 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలలోపు వీరికి జిల్లాలో ప్రతి గ్రామంలో గల ఆశ కార్యకర్త, అంగన్వాడీ టీచర్ అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, కళాశాలలో మాత్రలను పిల్లలకు అందించాలని, పట్టణ ప్రాంతంలో వైద్య సిబ్బందితోపాటు మెప్మా, మున్సిపల్ సిబ్బంది ద్వారా మాత్రలను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, కరీంనగర్, డాక్టర్ లలిత దేవి, మున్సిపల్ కమీషనర్ సేవాఇస్లావత్, డిడబ్ల్యూఓ సబిత, డాక్టర్ రవీందర్, డిపిటిఓ డాక్టర్ సాజిదా డిఐఓ, డాక్టర్ సుజాత అడిషనల్ డిఎంహెచ్. డాక్టర్ జువారియ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డాక్టర్ రాజ గోపాల్‌రావు, మలేరియా అధికారి, ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే మా లక్ష్యం

**- చల్మెడ విజ్ఞాన సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారావు**

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో చలిమెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రుద్రంగి మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కరీంనగర్ చల్మెడ ఆనందరావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాస్పిటల్ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండటమే చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ లక్ష్యమన్నారు. అందులో భాగంగానే తమ సంస్థ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల్లో ఎన్నో వేల వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో 3 రోజుల పాటు తమ సంస్థ వైద్యాధికారులు, సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి దాదాపు 6 వేల మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో కొంత మంది బీపీ, షుగర్, గుండె, కంటి సంబంధిత వ్యాధులు, టీబీ వంటి రుగ్మతలతో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారికి పరీక్షలు నిర్వహించి సర్జరీలు అవసరం ఉన్న వారిని తమ వాహనంలోనే ఆసుపత్రికి తీసుకెళ్లి సర్జరీలు చేసి తిరిగి ఇంటి వద్ద దించుతామన్నారు. చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ద్వారా రొమ్ము క్యాన్సర్, గర్భసంచిలో గడ్డలు ఇలా ఎన్నో రకాలైన రుగ్మతలకు తాము సేవలు అందించామని తెలిపారు. తాము చేస్తున్న సేవలను రాజకీయ కోణంలో చూడవద్దని కేవలం సామాజిక దృక్పథంతోనే చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే స్వచ్ఛంద సంస్థల లక్ష్యమని, ప్రజలు స్వచ్ఛంద సంస్థల సేవలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కట్టలింగంపేట ఎంపిటిసి పెగ్గర్ల రమేష్, వేములవాడ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి ఆనందం, ఉప్పులూటి గణేష్, మోతె నర్సయ్య, పాల నర్సయ్య, మంచె రమేష్, ముష్కం జీవన్‌గౌడ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

# మండల యాదవ సంఘం కొత్త పాలకవర్గానికి ఘన సత్కారం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన గోగు మల్లేశం యాదవ్, ఉపాధ్యక్షులు మోతె మహేష్ యాదవ్, దొంతుల చంద్రం యాదవ్, ప్రధాన కార్యదర్శి మందాటి తిరుపతి యాదవ్, గౌరవ అధ్యక్షుడు బండి దేవేందర్ యాదవ్‌లను బుధవారం మల్లాపూర్ యాదవ సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల యాదవ సంఘం అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్ మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి అభివృద్ధికి కృషిచేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఘనంగా సత్కరించిన యాదవ సంఘం సభ్యులకు మండల యాదవ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు భాస దేవరాజు యాదవ్, మసూరి తిరుపతి, దెబ్బ తిరుపతి, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు

- గోదావరిఖనిలో పాతపల్లి ఎల్లయ్య యాదవ్ భరోసా యాత్ర
- పాల్గొన్న అసంఘటిత కార్మికులు, కార్మిక నాయకులు
- కోల్ బెల్ట్ ఏరియాలో సంచలనం సృష్టించిన బిఆర్ఎస్ యాత్ర
- యాత్రను ప్రారంభించిన బిఆర్ఎస్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి





గోదావరిఖని, ప్రభాతవార్త.

రాష్ట్రంలో టిఆర్ఎస్–బిఆర్ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యధిక శాతం మెజారిటీతో ఘన విజయం సాధించి, ముచ్చటగా మూడవ సారి ముఖ్యమంత్రి అవుతారని పాతపల్లి ఎల్లయ్య యాదవ్ అన్నారు. గోదావరిఖని పట్టణ నడిబొడ్డున వెలసిన పోచమ్మ దేవాలయంలో బుధవారం నాడు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ర్యాలీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ పోచమ్మ మైదానం నుంచి ప్రారంభమై శివాజీనగర్, లక్ష్మీనగర్, కల్యాణ్ నగర్‌ల మీదుగా మేదరి బస్తీలో యాత్ర జరిగింది. ఈ బిఆర్ఎస్ భరోసా యాత్రను 46వ డివిజన్ కార్పొరేటర్ పాతపల్లి లక్ష్మి ఎల్లయ్య యాదవ్ ప్రారంభించారు. వివిధ కాలనీల నుంచి జరిగిన ఈ ప్రదర్శన ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మూడవసారి ముఖ్యమంత్రి కావాలని బిఆర్ఎస్ భరోసా యాత్రను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల పేదల ప్రజల కోసం, నిరుపేదల అభివృద్ధి కోసం 24గంటలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రాబోయే రోజుల్లో ఈ రాష్ట్రాన్ని బంగారు రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం, ఈ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం, కరువు లేకుండా చేయడం కోసం, ప్రజలు సుఖ సంతోషాలతో, ప్రతీ ఒక్కరికి తిండి, కూడు, గుడ్డ ఉండే విధంగా 24 గంటలు పనిచేస్తుంటే చూసిన కాంగ్రెస్, బిజెపి నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారని, కళ్లుండి చూడలేక, చెవులు ఉండి వినలేక కెసిఆర్ సంక్షేమ, అభివృద్ధిని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జోడు గుర్రాల రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతుంటే కాంగ్రెస్, బిజెపి నాయకులు ఈర్షతో విమర్శలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాలు, నిరుపేదలు కూడా బిఆర్ఎస్ పార్టీ వెన్నుదండిగా ఉండి మూడవసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చేయాలని, బిజెపికి, కాంగ్రెస్ గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రామగుండంలో రాబోయే ఎన్నికల్లో 40వేల పైచిలుకు బిసిలున్న ఈ ప్రాంతం నుంచి యాదవ సామాజిక వర్గానికి చెందిన వారికి టికెట్ ఇవ్వాలని తాము అధిష్టానాన్ని కోరుతామని, యాదవ సామాజిక వర్గానికి చెందిన తాను రామగుండం నుంచి టికెట్ ఆశిస్తున్నానని అన్నారు. ఇదే నియోజకవర్గం నుంచి గతంలో గెలిచిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలను తీర్చలేకపోయారని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచలేకపోయారని అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగులను ఆదుకోలేకపోయారన, ఈ ప్రాంతమంతా అవినీతి ప్రాంతంగా మారిపోయిందని, ఈ ప్రాంతంలో దోపిడీ దారులు, అవినీతి పరులు ఎక్కువైపోయారని అన్నారు. ఈ ప్రాంతంలో మెజారిటీగా ఉన్న యాదవ కులం నుంచి ఉన్న తనకు ఈ సారి టికెట్ ఇస్తే ఈ ప్రాంతాన్ని కెసిఆర్ కలలు కన్నట్లుగా తీర్చిదిద్దుతామని అన్నారు. కార్యక్రమంలో సంఘటిత, అసంఘటిత కార్మిక నాయకులు కొమ్ముకుమారస్వామి, బి.మహేందర్, పి.కిషన్, జె.రాజ్‌కుమార్, పి.కొము రయ్య, బి.లక్ష్మినారాయణ, సిహెచ్.రాజమల్లు, బి.శ్రీనివాస్, ఎం.లక్ష్మణ్, ఎం.రవి, పి.నర్సయ్య తదితరులున్నారు.

# ముత్తారం మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దాసరి లక్ష్మి


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల విద్యాధికారిగా దాసరి లక్ష్మి బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఇఓగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దాసరి లక్ష్మిని ఎంఇఓ కార్యాలయం ఆవరణలో ముత్తారం మండల యూనియన్ బాధ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిఆర్‌టియు అధ్యక్షులు వేగోళం సత్యనారాయణ గౌడ్, టిటియు అధ్యక్షులు అనిల్ కుమార్, టిపియుఎస్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, డిటిఎఫ్ అధ్యక్షులు దేవేందర్, ఎస్‌టియు అధ్యక్షులు కిన్నెర శ్రీనివాస్ ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుని పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా కొనసాగుతున్న కూనూరు పావని వెంకన్నల పెద్ద కుమార్తె కూనూరి అంజలి సంవత్సరికం కార్యక్రమంలో ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొద్ద బాలాజీ బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు బొనగాని రమేష్, లక్కం ప్రభాకర్, తోడేటి శశి కుమార్, కోల విజయ్, దేశిని రాజేశం, బొనగాని సాగర్, వేగోలపు వెంకన్న, బొనగాని సురేష్ తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం నూరేళ్లున్నట్లుగా మారింది

- దేశంలో రోజుకో కుంపటి రగిలిస్తున్న కాంగ్రెస్ - అధ్యక్ష మార్పు సామాజిక సమీకరణే
- తెలంగాణలో గెలుపు దిశగా లక్ష్యం - ఈ నెల 8న వరంగల్‌లో మోడీ సభ - బిజెపి నేత 'గుజ్జుల' వెల్లడి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం నూరేళ్ల అన్నట్లుగా మారిందని, తెలంగాణలో మూడోస్థానానికే ఆ పార్టీ పరిమితం కానుందని, మెజారిటీ స్థానాలలో బిజెపి అధికారంలోకి రానుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. కాజీపేటలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు ఈ నెల 8న రానున్న ప్రధాని నరేంద్ర మోడీ సభ, సన్నాహక సమావేశం బుధవారం గుజ్జుల నివాసంలో నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాటాడుతూ సామాజిక సమీకరణలో ఒల భాగంగానే బిజెపి నూతన అధ్యక్షుడిగా కిషన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్‌గా ఈటెల రాజేందర్ నియామకం జరిగిందని అన్నారు. వీరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలందరూ సైనికుల వలే పని చేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చేతిలో తెలంగాణ ప్రజలు చిక్కుకొని విలవిలలాడుతున్నారని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్ల రోజుకో కుంపటి రగులుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు పార్టీలతో ప్రజలకు ఉపయోగం ఏమీ లేదని స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన తీరును ప్రపంచ దేశాలు హర్షిస్తున్నాయని, ఆయన నేతృత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో గెలుపే అంతిమ లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. పూర్వ అధ్యక్షుడితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 8న కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు విచ్చేస్తున్న మోడీ సభకు కార్య కర్తలను భారీగా తరలించనున్నట్లు వివరించారు. తెలంగాణకు నూతన నియామకాలు చేపట్టిన కేంద్ర పార్టీకి కృతజ్ఞతలు తెలి పారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, మాజీ జిల్లా అధ్యక్షులు మీస అర్జున్ రావు, నాయకులు కౌశిక్ హరి, కర్రె సంజీవ్ రెడ్డి, కాసర్ల జనార్ధన్ రెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, వెల్లంపల్లి శ్రీనివాస రావు, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, ఆదికేశవ రావు, ఎండి.ఫహీం, శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల సంతోష్, గుడ్ల వెంకటేష్, జంగ శ్రీనివాస్‌రెడ్డి, మౌటం నర్సింగం, పెండ్యాల కుమార్, చాత రాజు నరేష్, కాసంగొట్టు విజయ్ తదితరులున్నారు.

# నిబంధనలు పాటించకుండా నడిపిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సులను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవీందర్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు కనీస వసతులు పాటించకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న స్కూల్ బస్సులను సీజ్ చేయాలని డిస్ట్రిక్ట్ రవాణా శాఖ అధికారికి బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు ధనార్జనే ధ్యేయంగా కనీస వసతులు పాటించకుండా నిబంధనలకు విరుద్ధంగా నడిపించడం జరుగుతుందని, సీట్ కెపాసిటీ కంటే అధిక లోడుతో విద్యార్థులను తరలించడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. వెంటనే నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జిల్లాల ప్రశాంత్, నాయకులు శివాజీ, నవీన్ తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

- దాతను సన్మానించిన కమిటీ సభ్యులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి అదే గ్రామానికి చెందిన కీ॥శే జంగం ఎల్లయ్య భార్య చిన్నక కుమారుడు జంగం కుమారస్వామి సంధ్యారాణి వారి తండ్రి జ్ఞాపకార్థం 20,116 రూపాయల విరాళంగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దాత జంగం కుమారస్వామి సంధ్యారాణి, చిన్నకను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానించారు.

# రామగుండం నియోజక వర్గంలో యువతకు ఉపాధి కల్పనే లక్ష్యం

**- అభివృద్ధికి చిరునామాగా రామగుండంను నిలుపుతా**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**- ఎమ్మెల్యేకు బిఆర్ఎస్ శ్రేణుల ఘన స్వాగతం**



గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో యువతకు ఉపాధి కల్పనే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రామగుండం నియోజక వర్గంలో యువతకు ఉపాధి కోసం ఐటి పార్కులో పలు కంపెనీలు భాగస్వామ్యులయ్యేలా చేయ డానికి, నాటా సభలకు పాల్గొనేందుకు జూన్ 29వ తేదీన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అమెరికాకు బయలుదేరారు. అమెరికా లోని డల్లాస్‌లో పలు ఐటి కంపెనీల నిపుణులతో, వ్యవస్థాప కులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించి, తిరిగి బుధవారం స్వదేశం చేరు కున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఆయనకు రామ గుండం నియోజక వర్గ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నేతలు, అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 8వ తేదీన రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కెటిఆర్ రామగుండం నవ నిర్మాణ సభలో ఈ ప్రాంతంలో ఐటి పార్కు ఏర్పాటుచేస్తామని తెలిపారని అన్నారు. తమవంతు కృషిగా అమెరికాకు వచ్చిన ఐటి కంపెనీల నిపుణులతో వ్యవస్థాపకులతో సమావేశం ఏర్పాటు చేశానని, అందుకు అనుగుణంగా సహాయ సహాకారాలు అందిస్తామని వారు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో సుమారుగా 75 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. పలు పారిశ్రామిక వేత్తలు రామగుండంలో తమ శాఖలను ఏర్పాటు చేయడానికి సముఖత వ్యక్తం చేశారని, దాంతో మొదటి దశలో సుమారు 50 నుంచి 100 మంది ఐటి నిపుణులకు రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఇక్కడ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగాను తాను ముందుకు సాగుతున్నానని అన్నారు. స్వాగత శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన రామగుండం నియోజక వర్గ ప్రజాప్రతినిధులకు, బిఆర్ఎస్ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# నలుగురు పారిశుద్ధ్య కార్మికులు ఏజెన్సీలకు సరెండర్

**- వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు - ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రతి సేవ వంద శాతం ఉచితం**

**- డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ - లంచడం ఇవ్వడం, తీసుకోవడం నేరం - డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో పని చేసే నలుగురు పారిశుద్ధ్య కార్మికులను వారి ఏజెన్సీలకు సరెండర్ చేయడం జరిగిందని డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్‌లలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, నర్సింగ్ సూపరింటెండెంట్, హెడ్ నర్సులు, శానిటేషన్ మెనేజర్ సంపత్, క్వాలిటీ మెనేజర్ అనిల్ ఆధ్వర్యంలో జిల్లా ఆసుపత్రిని, మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని పూర్తిగా పరిశీలించి, రోగుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేసే నలుగురు పారిశుద్ధ్య కార్మికులను గుర్తించామని, వారిని ఏజెన్సీలకు సరెండర్ చేస్తూ, వారి బదులు మరో నలుగురిని ఇవ్వాల్సిందిగా కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ఆసుపత్రిలోని ప్రతీ వార్డు వద్ద ప్రభుత్వం అందించే సేవలు వంద శాతం ఉచితమని, ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని, నోటీసు బోర్డులు ఏర్పాటు చేశామని,



ఆసుపత్రిలో ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే డిసిహెచ్ఎస్‌కు, మెడికల్ సూపరింటెండెంట్‌కు సమాచారం అందించాలని, లంచం ఇవ్వడం, తీసుకోవడం నేరమని, ప్రజలు ఎవ్వరూ ఎవ్వరికీ డబ్బులు ఇవ్వవద్దని ఆయన సూచించారు. ఆసుపత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండేలా బయోమెట్రిక్ విధానం అమలుచేస్తున్నామని, ఓపి సమయంలో వైద్యులు బయటకు వెళ్లకుండా చర్యలు తీసుకున్నట్లు డాక్టర్ కె.శ్రీధర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# సేవాదళ్ అధ్యక్షునికి ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా యువతకు ఆదర్శంగా నిలుస్తూ కోరుట్ల సేవాదళ్‌ను స్థాపించి గత కొన్ని సంవత్సరాల నుండి రక్తదాన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జాతీయ సేవా పురస్కారాన్ని అందుకున్న కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు పట్టణంలోని రథలాపంపుకు చెందిన మున్నూరు కాపు సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. నాగరాజు కొన్ని సంవత్సరాల నుండి అత్యవసర సమంలో రక్తదాతగా, సంధానకర్తగా వందలమందికి సేవాలందించడంతో పాటూ నిరుపేదలకు పలు శుభకార్యాల్లో మిగిలిపోయిన ఆహారాన్ని అందించారని కొనియాడారు. నాగరాజు సేవలను గుర్తించి జాతీయ పురస్కారం అందజేయడం గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ అధ్యక్షుడు గుర్రాల ప్రవీణ్, ప్రధానకార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సంఘ సభ్యులు, శ్రీనివాస్, గంగాధర్, నిమ్మల మారుతి, రవి, విజయ్, మహేష్, శేఖర్, ప్రవీణ్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ రాకముందే లక్ష రూపాయల సహాయం అందించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం బిసి చేతి కులవృత్తి దారులకు ఇస్తామని ప్రకటించిన లక్ష రూపాయల సహాయాన్ని ఎన్నికల కోడ్ రాకముందే అందించాలని విశ్వబ్రాహ్మణ, విశ్వ కర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు బీమోజు సురేందర్ కోరారు. ఈ మేరకు పెద్దపల్లి అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణకు బుధ వారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంఅలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బిసిలోని చేతి వృత్తిదారులకు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం కోసం విశ్వబ్రాహ్మణులు వేల సంఖ్యలో దరఖాస్తులు చేసుకున్నారని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల సహాయాన్ని ఎన్నికల కోడ్‌రాక ముందే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామగిరి రాజమౌళి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఎం.రాజ్యలక్ష్మి, పెద్దపల్లి మండల ప్రధాన కార్యదర్శి పి.కావ్వయ, మండల అధ్యక్షులు శ్రీరామోజు నర్సింహ చారి, మండల గౌరవ అధ్యక్షులు సీపల్లి శ్రీనివాస్, జూలపల్లి మండల అధ్యక్షులు బి.రాజేందర్, నాయకులు ఎన్.ప్రసాద్, సిహెచ్.వేణు, ఎ.కోటయ్య, బి.భీమయ్య, పెద్దపల్లి సరిత, జూపాక రూప, జూపాక సౌమ్య తదితరులున్నారు.






# కార్మికురాలి కుటుంబానికి అండగా కమీషనర్

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల మున్సిపల్ కారా ్యలయంలో పారిశుద్ధ్య కార్మికురాలిగా విధులు నిర్వహిస్తున్న రాగుల రాణి కుటుంబానికి మున్సిపల్ కమీషనర్ అండగా నిలిచారు. కార్మికురాలి కుమార్తె రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆమె అంత్యక్రియల నిమిత్తం రూ. 5లక్షలు తక్షణ ఆర్థికసాయం అందించారు. కార్మికురాలి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని కమీషనర్ హామి ఇచ్చారు.

# బీజేపీకి రాజీనామా

కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ మొలిగె లక్ష్మీ, మాజీ సర్పంచ్ మొలిగె శ్రీనివాస్‌లు భారతీయ జనతా పార్టీ ప్రాథమిక సభ్యత్వంకు, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్ష పదవికీ రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్‌ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి కేంద్రం తొలగించినందకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాజీనామా పాత్రాన్ని జిల్లా, రాష్ట్ర ప్రతినిధులకు పంపించా మన్నారు.

# నూతన పిల్లల ఆస్పత్రి ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కల్లూర్ రోడ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఓ పిల్లల ఆస్పత్రిని కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన ్నం అనీల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి ఆస ్పత్రికి వచ్చే పిల్లలకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి నిర్వాహకులు, బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జెడ్‌పీపీ సీఈఓ ఆకస్మిక తనిఖీ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని ధర్మారం గ్రామంలో జెడ్‌పీపీ సీఈఓ రామానుజచారి ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులు, కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణాలను పరిశీలించారు. గ్రామంలో ఒక రైతు కమ్యూనిటీ ఫ్లాంటేష్ క్రింద నీలగిరి మొక్కలను సాగు చేయుటకు ఎంచుకోగా, అట్టి రైతుకు పలు సూచనలిచ్చారు. రైతులు లాభాదాయక పంటలను వేసుకోవాలని లాభం పొందే మార్గాలను సూచించారు. అలాగే మండలంలోని మోహన్‌రావుపేట్, చిన్నమెట్‌పల్లి, మాదాపూర్ గ్రామాల్లో జిల్లా పంచాయితీ అధికారి దేవారాజు పర్యటించారు. గ్రామాల్లోని శానిటేషన్ పనులను సరిగా నిర్వహించుటకు పంచాయితీ కార్యదర్శులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీటీసీ శ్రీనివాస్, ఎంపీటీసీ సుభాష్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజమౌళి, టీపీ దారసింగ్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎమ్మెల్సీ రమణను పరామర్శించిన టిడిపి నాయకులు రాజన్న

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎమ్మెల్సీ ఎల్.రమణ తండ్రి ఎల్జీ రామ్ పరమపదించిన సందర్భంగా వారిని స్వగృహంలో పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మహంకాళి రాజన్న.ఆయన వెంట కొండ శ్రీధర్,పట్టణ టిడిపి అధ్యక్షులు మగిడి గంగాధర్,నక్క లక్ష్మణ్,బత్తుల కొండయ్య,కటకం చంద్రమౌళి,డి.జనార్ధన్,కరిపే లక్ష్మణ్,కోయ బాలకృష్ణ,ఎస్.విజయ్‌కుమార్‌లు ఉన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషకు మహంకాళి రాజన్న ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహంకాళి రాజన్న,జక్కు పద్మ,జక్కు రవి,కమాటాల శ్రీనివాస్,బొల్లం పాపన్న,జిల్లా ప్రకాష్,కటకం భాస్కర్,బంధం గౌరినాత,కోటగిరి తుక్కయ్య,కటకం చంద్రమౌళి,ద్యవరశెట్టి జనార్ధన్,రేగొండ రమేష్,వై.రాజశేఖర్,బొడ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కాటారం పిఎసిఎస్ చైర్మన్ పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంలో నివాసముండే సలాకుల నర్సయ్య, దేవులపల్లి భూమయ్య ఇటీవల మృతి చెందారు. ఈ మేరకు బుధవారం వారి కుటుంబాలను కాటారం పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయన వెంట నాయకులు లింగారావు, రాంచందర్ రెడ్డి, అడవీ శ్రీరాంపూర్ మాజీ సర్పంచ్ దుబాసి శ్రీనివాస్, శ్రీకాంత్, రోహిత్ తదితరులున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండల పరిధిలో సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం సైబర్ జాగరుక్తా దివాస్‌ను చల్‌గల్ గ్రామంలో ఉన్నత పాఠశాల లో ఎస్ఐ సధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ప్రతినెల మొదటి బుధవారం సైబర్ నేరాల గురించి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ భాస్కర్ సూచన మేరకు నిర్వహించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,బెట్టింగ్ ఫ్రాడ్,సెక్స్ టార్షన్,లోన్ ఆప్లై గురించి వివరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై సదాకర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని,లోన్,లాటరీ పేరుతో వచ్చే మెసేజ్‌లు కానీ,సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనలు చూసి ఆశపడి మోసపోకండి అని,ఒకవేళ ఏదైనా సైబర్ మోసంకి సంబంధించి ఎన్‌సిఆర్‌పిలో ఫిర్యాదు చేసిన లేదా టోల్‌ఫ్రీ నెంబర్ 1930కు తక్షణమే కాల్ చేయండి.ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరు స్మార్ట్‌ఫోన్లు కనీస అవసరాలయ్యాయి.బ్యాంకు ఖాతాలతో ఫోన్ నంబర్లు అనుసంధానం కావడంతో యాప్‌లు డౌన్లోడ్ చేసుకొని చాలామంది నగదు రహిత లావాదేవీలు కొనసాగిస్తున్నారు.ఓ వైపు డిజిటల్ లావాదేవీలు విస్తరిస్తుండగా అంతే వేగంగా మరోవైపు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి.మొబైల్‌లో ఆటలు ఆడే సందర్భంలో వివిధ రకాల సైట్లలో అవసరమైన వస్తువులు అతి తక్కువ ధరకు లభిస్తాయని వచ్చే ప్రకటనలకు ఆకర్షితులైన వారు వెంటనే ఆ లింకులపై క్లిక్ చేస్తున్నారు.దీంతో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు.తక్షణమే ఆ మొబైల్ నంబర్‌కు అనుసంధానంగా ఉన్న బ్యాంకు ఖాతాల్లో ఉన్న డబ్బు నేరగాళ్ల పరమవుతోంది.విషయం తెలుసుకునే సరికి సొమ్ము ఖాళీ కావడంతో బాధితులు ఇబ్బంది పడుతున్నారు.ప్రస్తుత రోజుల్లో అనేక సైబర్ మోసాలు బాగా పెరిగాయి.వీటి నుండి బయటపడేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కోరారు.



## కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల,ప్రభాతవార్త :

సుదీర్ఘ కాలంగా పరిష్కారం కానీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 6 నుండి సమ్మెలోకి పోతున్న గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు.స్థానిక మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఆవిష్క రణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కన్వీనర్ ఇందూరి సులోచన,కో కన్వీనర్ ముడుగం రాజలింగులు మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసే వరకు సమ్మె ఆగదన్నారు. కార్మికులకు అనుసరిస్తున్న మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని పనిభారం మోపి పనిచేయ లేక తొలగించిన కార్మికులను వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్లతో సమ్మె కొనసాగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో 6వ తేదినా సమ్మె మొదలవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేష్,మండల నాయకులు సత్తయ్య, అంజయ్య, గణపతి, రాజేంధర్, మల్లయ్య, రమేష్‌తోపాటు పలువురు ఉన్నారు.



## మహిళ సంఘాల వారు కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేసుకోవాలి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మహిళ సంఘాల సభ్యులు ఇంటి బయట ఉన్న స్థలంలో కిచెన్ గార్డెన్‌లు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా సెర్ప్ డిపియం జె.డి.మల్లేషం అన్నారు. బుధవారం ఆయన జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది.గ్రామంలో మహిళలు వారి ఇంటి వద్ద స్థలం ఉంటే కూరగాయలు, పూల మొక్కలు, పండ్ల మొక్కలు పెంచుకోవాలని తద్వారా ఇంటికి అవసరమైన నాణ్యమైన కూరగాయలు,పండ్లు లభించే అవకాశం ఉంటుందని అందులో భాగంగా గ్రామలను ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని అన్నారు.సర్పంచ్ ఎల్ల.గంగానర్సు రాజం,ఎపియం వి.గంగాధర్,సిసిపి.గంగారాం,విఓఎ స్వప్న,సభ్యురాళ్లు ఎర్ర వినోద,సిఎచ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులపల్లిలో కుల సంఘ భవనాల నిర్మాణానికి భూమిపూజ చేసిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నరసింహులపల్లి గ్రామంలో 26 లక్షల 60వేల రూపాయలతో కురుమ సంఘం భవనం,మహిళా సంఘం,అంబేద్కర్ సంఘం భవనాలను బుధవారం ప్రారంభించిన చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు గ్రామంలో రూ.2.80 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ తిరుపతి,మండల జెడ్పిటిసి ప్రశాంతి,సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కృష్ణారావు,కొడిమ్యాల సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు,మార్కెట్ కమిటీ చైర్మన్ నరేంధర్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, మండల అధికారులు,పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశంగౌడ్, నాయకులు, గ్రామ ప్రజలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## నృసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్న దేవాదాయ శాఖ స్థపతి

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి వల్లి నాయగం బుధవారం కుటుంట సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు,అర్చకులు వారిని ఆలయంలోకి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న,కార్య నిర్వాహణ అధికారి శ్రీనివాస్‌లు స్వామివారి శేష వస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందించారు.అనంతరం దేవాలయంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ ఇంజనీర్ ప్రతాప్,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పడమటి సోమారం మధర్ డెయిరీ చైర్మన్‌గా ఆల్వ భాస్కర్‌రెడ్డి

బీబీనగర్, జూలై 5 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో నల్లగొండ– రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఆల్వ భాస్కర్‌రెడ్డి నూతన అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ప్రభుత్వం నుంచి పాడి రైతులకు రావాల్సిన అని రకాల ప్రోత్సాహకాలు తీసుకువచ్చి వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడతామన్నారు. తన ఎన్నికకు సహకరించిన డైరెక్టర్లు, సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధర్ డెయిరీ డైరెక్టర్లు, సభ్యులు తదితరులున్నారు.

మెటుపల్లి వార్త

# షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణకు దీక్ష చేపట్టిన మామిడి నారాయణరెడ్డి

## -ఫ్యాక్టరీ తెరిపించేవరకు వినూత్న నిరసన

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఉన్న మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పున:ప్రారంభిస్తానని హామీ ఇచ్చి ఇప్పటికటి 9సం.లు గడుస్తున్నా ఏ ఒక్క నాయకుడు దీనిపై చర్య తీసుకోకపోవడం చాలా దురదృష్టకరమని ఇట్టి షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం పున:ప్రారంభించే దిశగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ చెరుకు రైతు సంఘం అధ్యక్షుడు మామిడి నారాయణరెడ్డి బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో బుధవారం దీక్ష చేపట్టాడు. ఈమేరకు నారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఐదు నెలల్లో కొత్త ప్రభుత్వం ఏర్పడే వరకు ఇట్టి దీక్ష కొనసాగిస్తానని అప్పటి వరకు గడ్డం, వెంట్రుకలు తీయనని, చెప్పులు వేయనని అలాగే తిరుగుతానన్నాడు. ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే రైతుల మీద ప్రేమ ఉంటే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించాలని లేదా ఏ పార్టీ నాయకుడైన ఖచ్చితంగా షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ఖచ్చితమైన మాట ఇస్తాడో వారికి చెరుకు సంఘం రైతులు పూర్తి మద్దతు ఇస్తారాని తెలిపారు. ఇట్టి దీక్షకు సంఘీభావం తెలిపిన సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూడు నియోజకవర్గాల రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని అట్టి షుగర్ ఫ్యాక్టరీ మూతపడటం వలన ఎందరో రైతులు, యువకులు, కార్మికులు గల్ఫ్‌బాట పట్టి అక్కడ సరైన ఉపాధి లేక ఆత్మహత్యలకు పాల్పడుతూ కుటుంబాలకు తీవ్ర బాధను



మిగులుస్తున్నారాని తెలిపారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్దరణ దిశగా అడుగులు వేయాలని లేకపోతే రాబోయే ఎలక్షన్‌లో రైతులే తగిన గుణపాఠం చెబుతారాని తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభించడానికి ఏ పార్టీ అయితే కృషి చేస్తుందో ఆ పార్టీకే పూర్తి మద్దుతుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గల్ఫ్ జెఎసి అధ్యక్షుడు గుగ్గిల్ల రవిగౌడ్, వాకిటి సత్యంరెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, రామాగౌడ్, గురిజల రాజరెడ్డి, ఎక్స్ సిడిసి చైర్మెన్ కంది బుచ్చిరెడ్డి, షేర్ నర్సారెడి , వెంపేట ఉపసర్పంచ్ గోరుమంతుల ప్రవీణ్, బద్దం స్వామిరెడ్డి, కోల నారాయణ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఆర్డీఓకు చిరు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



కోరుట్ల డివిజన్ మొట్టమొదటి ఆర్డీఓగా బాధ్యతలు నిర్వర్తించి మెట్‌పల్లి డివిజన్ ఆదనపు బాధ్యతలు నిర్వర్తించిన టి.వినోద్‌కుమార్ ఆర్మూర్‌కు బదిలీపై వెళ్తున్న తరుణంలో ఆర్డీఓ వినోద్‌కుమార్‌ను పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డా.బెజ్జారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం శాలువతో చిరు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కా ంగ్రెస్ నాయకులు, తదితరులున్నారు.

# సోషల్ ప్రైడ్ అవార్డు పొందిన ప్రభుత్వ టీచర్ సత్యనారాయణ

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

గోల్డెన్ ఎరా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో సోషల్ ప్రైడ్ అవార్డు 2023ను మెట్‌పల్లి పట్టణానికి చెందిన హిందీ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు అల్లకట్టు సత్యనారాయణ పొందారు. కాగా 2015లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యాయ అవార్డు, హిందీ సాహిత్య రత్నశ్రీ అవార్డులు పొందారు. విద్యార్ధిని విద్యార్థులకు జ్ఞానం, యోగ, ధ్యానం, ప్రకృతి సంరక్షణ, చెట్లు నాటడం, పేద విద్యార్థులకు బుక్స్ పంపిణీ, వివిధ సోషల్ కార్యక్రమాలు చేపట్టిన తరుణంలో అల్లకట్టు సత్యనారాయణ ఇట్టి అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత్ పరిషత్ టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహులు, జగిత్యాల జిల్లా పండిత పరిషత్ బాధ్యులు ఎనుగందుల రాజేంద్రప్రసాద్, పలువురు ఉపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణకు అభినందనలు తెలిపారు.

# ప్రగతి చక్రం అవార్డులు అందుకున్న మెట్‌పల్లి డిపో సిబ్బంది



మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి డిపోకు చెందిన పలువురు ఉద్యోగులు ఆర్టీసి చైర్మెన్ బాజిరెడ్డి గోవర్దన్, ఎండి సజ్జనార్ చేతుల మీదుగా ప్రగతి చక్రం అవార్డులు బుధవారం హైదరాబాద్‌లో అందుకున్నారు. కాగా విధులలో ప్రతిభ కనబరిచిన మెట్‌పల్లి డిపో గ్యారెజ్ సెక్షన్ ఎల్‌హెచ్ ప్రభాకర్, కండక్టర్లు బలరాం, రవీందర్, డ్రైవర్ శ్రీనివాస్‌లను సన్మానించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఇట్టి అవార్డులు అందుకున్న మెట్‌పల్లి డిపో సిబ్బందిని డిపో మేనేజర్, పలువురు సిబ్బంది అభినందించారు.

# జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన వర్షకొండ విద్యార్థులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్‌బిఐ హైదరాబాద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఫైనాన్షియల్ లిటరెసి-2023పై ఆల్ ఇండియా క్విజ్ పోటీలు బుధవారం నిర్వహించగా ఇట్టి పోటీల్లో ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఒరుగంటి నితిన్, రెడ్డవేన సౌమిత్‌లు బుధవారం పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంయుక్తంగా తెలంగాణ రాష్ట్ర ఆర్‌బిఐ లైజనింగ్ అధికారి శ్రీకుమార్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటరెడ్డి, జగిత్యాల మండల విద్యాధికారి గాయత్రి చేతుల మీదుగా రూ.7500 నగదుతో పాటు



ప్రశంసపత్రంను అందుకున్నారు. కాగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పలువురు అభినందనలు తెలిపారు.

# అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంతోష్‌యాదవ్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామానికి చెందిన ధనరేకుల సంతోష్‌యాదవ్ నియామకమయ్యారు. ఇట్టి నియమక పత్రాలను రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు పలుమూరు మల్లేష్‌యాదవ్ నూతనంగా నియమకమైన సంతోష్‌యాదవ్‌కు బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో అందజేశారు. ఈ మేరకు సంతోషయాదవ్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడికి, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్‌యాదవ్, నియోజకవర్గ ఇంచార్జ్ లక్కం మల్లేస్‌యాదవ్, మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంపు గంగరాజం, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేంధర్ యాదవ్, గౌరవాధ్యక్షుడు డా.రాజగంగారాం, బండారి వెంకటేష్‌యాదవ్, శ్రీధర్ యాదవ్, నాగరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపల్లిలో మహిళ ఆత్మహత్య


మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో అన్నే కొమరమ్మ(54)అనే మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు సీఐ మాదాసు రాజ్‌కుమార్ బుధవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జగ్గయ్యపల్లి గ్రామానికి చెందిన అన్నే కొమరమ్మకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, మానసిక స్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి భర్త రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు సీఐ తెలిపారు.



# శస్త్ర చికిత్స చేసి 4కిలోల కణతి తొలగింపు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసి లక్ష్మి అనే పెషెంట్ కడుపు నుండి బుధవారం 4కిలోల కణతిని తొలగించారు. కాగా పెషెంట్ లక్ష్మి కడుపు నొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి రాగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఆమె గర్భ సంచి సమీపం నుండి కణతిని గుర్తించి శస్త్ర చికిత్స ద్వారా తొలగించారు. శస్త్ర చికిత్స అనంతరం పెషెంట్ లక్ష్మి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.

# వైభవంగా గోపాలకృష్ణ భగవాన్ కళ్యాణం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ మద్భాగవత సప్తాహప్రవచన జ్ఞానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా బుధవారం గోపాల కృష్ణ భగవంతుడి కళ్యాణంను వేదమంత్రోచ్ఛరణాల మధ్య బుధవారం వైభవంగా నిర్వహించారు. ఇట్టి కళ్యాణంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ దావ వసంత, మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత, ఎంపిపి భీమేశ్వరి, భక్తులు పాల్గొన్నారు

# మాధకద్రవ్యాల నిరోధమే లక్ష్యంగా జిల్లాలో అంటిడ్రగ్‌క్లబ్ ఏర్పాటు

### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

మాధకద్రవ్యాల నిరోధమే లక్ష్యంగా జిల్లాలో అంటిడ్రగ్‌క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందని అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాధ్యక ద్రవ్యల అవగాహన ర్యాలి నిర్వహించి అనంతరం వాసవి పంక్షన్ హాల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వంహించారు. కార్యక్రమానికి ముఖ్య అథితులుగా బలగం డైరెక్టర్ వేణు, హీరో ప్రయదర్శి, హీరోయిన్ కావ్య అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత విద్యార్థులు డ్రగ్స్ లాంటి మత్తు పదార్థలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని జిల్లాలో మాధక ద్రవ్యాల నిర్మూలనకు విన్నూత కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా ప్రస్తుల హీరోను మోడల్‌గా ఉంటున్నారని అన్నారు. 8,9,10 విద్యార్థులతో, ఒక టీచర్ ఇంటర్మీడియట్ విద్యార్థులతో అంటీ డ్రగ్ క్లబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి నెల వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తు తోటి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారిని అన్నారు. విరికి అవార్డ్, రివార్డ్స్ మంత్రి చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని అన్నారు. మాధక ద్రవ్యాల మత్తులో యువత విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో మాధక ద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రంగా నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయుడి సస్పెన్షన్ గర్హనీయం

### ఊడ్చిన ఉపాధ్యాయుని సత్కరించాలి




సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

క్రమశిక్షణ చర్యల పేరిట కరీంనగర్ జిల్లా తిమ్మపూర్ మండలం గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు భాస్కర్ రావును జిల్లా విద్యా శాఖ సస్పెండ్ చేయడం గర్హనీయం అని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ స్వామి పాఠశాలలో ఊడుస్తుండగా భాస్కర్ రావు ఫోటో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడాన్ని తప్పుగా భావిస్తూ కరీంనగర్ డీఈవో జనార్ధన్ సెస్పెండ్ చేయడం సరైంది కాదని అన్నారు. సర్వీస్ పర్సన్‌లని నియమించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుంటే ఉపాధ్యాయులు ఊడ్చుకోవడం గంట కొట్టడం పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, మల్లారపు పురుషోత్తం, రవిందర్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## గర్భిణిలకు అరోగ్య కిట్ల పంపిణి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

గర్భిణిలకు అరోగ్యకిట్లను పట్టణంలోని బివైనగర్ సెక్టర్ 5 నెహ్రూనగర్ అంగన్‌వాడి కేంద్రంలో వార్డు కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గర్భిణిలకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. అరోగ్య కిట్లు, అందజేయడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ అంజమ్మ, అంగన్‌వాడి టీచర్ పద్మ, శారద, శైలజ,, అనుష, తదితరులు పాల్గొన్నారు.

## కూరగాలయ మార్కెట్ అధ్వర్యంలో బోనాలు పండుగ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

అషాడమాసం సందర్భంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్ అధ్వర్యంలో బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ అమ్మవారికి భక్తి శ్రద్దలతో బోనాలను సమర్పించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అమ్మవార్ల ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా పడి పంటాలు బాగా పండాలని రైతుందురు సంతోషంగా ఉండాలని అన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ బోనోల ఉత్సవ కార్యక్రమంలో మార్కెట్ అధ్యక్షుడు లక్ష్మి రెడ్డిరాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి తడుక సత్యం, దుర్గవ్వ, రమేష్, భూమేష్, గాలయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనంతో గౌడ ఐక్యతను చాటుదాం

### - జులై 9 సమావేశాన్ని విజయవంతం చేయండి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో గౌడకులస్తులను సంఘటితం చేస్తూ ఐక్యత కోసం ముస్తాబాద్ మండల గౌడ కులస్తుల ఆత్మీయ సమావేశం పేరుతో సంచలనమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం పట్ల ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా చర్చలు జరుగుతుండగా, ఈ సమావేశాన్ని విజయంతం చేయాలని నిర్వహకులు పత్రికా ముఖంగా పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీ ఆదివారం రోజున ముస్తాబాద్ మండలంలో మాతృశ్రీ గార్డెన్‌లో అన్ని గ్రామాల గౌడ కుల బాంధవులు కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ద్వారా రాబోయే రోజుల్లో పార్టీలకు అతీతంగా గౌడ కులస్తులు ఏకతాటిపైకి వచ్చి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, అది మనం అందరం ఐక్యంగా ఉంటేనే సాధ్యమవుతుందని, అందుకే ఈ ఆత్మీయ సమే ్మళనం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాజకీయ పార్టీలకు, నాయకులకు అతీతంగా, చిన్న, పెద్ద, పేద, ధనిక, వ్యత్యాసం లేకుండా ఆత్మీయ పలకరింపుతో కేవలం గౌడ సామాజిక వర్గ మనుగడ కోసం, అభివృద్ధి కోసం చర్చ జరుపుకోవడానికి ఓ వేదికగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్ద సంఖ్యలో మండలంలోని గౌడ కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండల కేంద్రంలో గురువారం ఉదయం 10గంటలకు కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు,అ న్ని విభాగాల నాయకులు పాల్గొనాలని కోరారు.

## నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజాప్రతినిధులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బేతి రాములును కమాన్‌పూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బొల్లపల్లి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత శ్రీనివాస్, సిద్దిపల్లె సర్పంచ్ తాటికొండ శంకర్, గుండారం సర్పంచ్ ఆకుల ఓదెలు, నాగారం సర్పంచ్ ఇటవేని కొమురమ్మ కొమురయ్య, ఎఎంసి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## దేవీలక్ష్మీ నర్సయ్యకు పరామర్శ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఇటీవల గోదావరిఖనిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దేవీ లక్ష్మీనర్సయ్యను బుధవారం కరీంనగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి మహమ్మద్ జమీల్ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తీసుకువెళ్తామని, మానసిక ఆందోళనకు గురి కావద్దని ధైర్యం చెప్పారు. అందరి దీవెనల వల్లనే తాను కోలుకుంటున్నానని లక్ష్మీ నర్సయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కరీంనగర్‌కు చెందిన వైఎస్ఆర్‌టిపి నాయకులు ఉన్నారు.

## చదువు'కొనాల్సి'న దుస్థితి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

విద్యా సంస్థలు నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌గా కొనసాగాల్సి ఉన్నప్పటికీ పెద్దపల్లిలో మాత్రం దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. కేవలం ధనార్జనే ధ్యేయంగా ఇక్కడ విద్యా సంస్థలు విద్యార్థుల తల్లిదండ్రులను నానా రకాలుగా దోచుకుంటున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా బుక్‌స్టాల్స్ పేరుతో పాఠ్య పుస్తకాలు, స్టేషనరీని వారికి ఇష్టం వచ్చి ధరలను నిర్ణయించుకొని విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో విక్రయిస్తున్న పాఠ్య పుస్తకాలను ఎబివిపి నేతలు మంగళవారం పట్టుకున్నారు. అనంతరం విద్యాధికారులకు సమాచారం ఇవ్వగా, పుస్తకాలను అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా బుక్స్ స్టాల్ పేరుతో పాఠ్య పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు జరుపుతున్నారని తెలిపారు. ధనార్జనే ధ్యేయంగా విద్యార్థుల తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్య పుస్తకాలు అమ్ముతున్న ట్రినిటి పాఠశాల గుర్తింపు వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కీసర మనీషా, వేల్పుల నాగచంద్ర, జిల్లా హాస్టల్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ సందనవేన ఓమేష్, అరవింద్, జగ్గంపల్లి అభి, శ్రీనివాస్ తదితరులున్నారు.

# క్రీడా పాఠశాలల ప్రవేశాలకు ఎంపిక పోటీలు


విద్యార్థులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సురేఖ, ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, ఇల్లందకుంట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాన్యా నాయక్, మల్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దబ్బేట రవీందర్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ చిరుత శ్రీనివాస్, పీఈటీలు రాజు, రమేష్, సంపత్, స్నేహలత, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభాతవార్త, ఇల్లందకుంట : రాష్ట్రంలోని మూడు క్రీడా పాఠశాలలైన హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ పాఠశాలలలో 4,5వ తరగతులలో ప్రవేశాలకు క్రీడా పోటీలను కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని ప్రాథమిక పాఠశాల క్రీడా ప్రాంగణంలో మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రవేశాలకు ఎంపిక పరీక్ష నిర్వహించారు. 2023-24వ విద్యా సంవత్సరమునకు క్రీడా పాఠశాలలైన హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలలలో 240 సీట్లకు గాను 4,5వ తరగతుల విద్యార్థులకు క్రీడాపోటీలను నిర్వహించి ఇందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులను జిల్లా స్థాయిలో కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 10,11 తేదీలలో నిర్వహించే పోటీలకు పంపించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో అర్హత సాధించిన విద్యార్థులను రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసి వారికి ఈ మూడు పాఠశాలలలో ఎక్కడ సీటు వస్తే అక్కడ ప్రవేశం పొందాలని, ఇది పూర్తి పారదర్శకంగా పీఈటీల సమక్షంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. 4వ తరగతికి గాను ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు, 5వ తరగతికి ఇల్లందకుంట ప్రాథమిక పాఠశాల నుండి 10 మంది విద్యార్థులు, మల్యాల పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు, టేకుర్తి పాఠశాల నుండి ఇద్దరు మొత్తం 16 మంది

## నేడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సంజయ్ జన్మదిన వేడుకలు



జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పి చైర్మన్, లైబ్రరీ చైర్మన్, మున్సిపల్ చైర్మన్ హాజరుకానున్నారు. జగిత్యాల పట్టణ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, పట్టణ నాయకులు, అర్బన్, రూరల్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అక్షర చిట్‌ఫండ్స్‌పై జగిత్యాల ఎస్పీ భాస్కర్‌కు ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : అక్షర చిట్‌ఫండ్ వారు మోసాలకు పాల్పడుతున్నారని జగిత్యాల ఎస్పీ భాస్కర్‌కి అక్షర బాధితులు ఫిర్యాదు చేశారు. అక్షర చిట్‌ఫండ్ వారు చిట్టి డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. జగిత్యాల బ్రాంచ్‌లో మేనేజర్‌ని డబ్బులు అడిగితే నేను ఏమి చేయాలని మేనేజర్ తిరుపతి చెపుతున్నాడని, ఇప్పటి వరకు గత యాడాది కింద చిట్టి ఎత్తిన వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతునన్నారని, ఫోన్ చేస్తే ఫోన్లు కూడా లిఫ్ట్ చేస్తలేరని బాధితులు వాపోతున్నారు.

# బిఆర్ఎస్ బిఫాం నాకే..

### నాకున్న బలం, బలగం, మీరే..

### సర్పంచుల బుజ్జగింపుల సమావేశంలో ఎమ్మెల్సీ కౌశిక్..



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి దత్తత నియోజకవర్గమని, హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు కేసిఆర్ పాలనను ఎప్పుడు విస్మరించరని, సంవత్సరం కాలంగా నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధారణను చూసి కొన్ని రాజకీయ పార్టీల నేతలు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, ఆ కుట్రలను మీరందరు కలిసికట్టుగా ఉండి చేదించాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే బిఫాం నాకే వస్తున్నదని, నాకు ఉన్న బలం, బలగం మీరేనని బుధవారం హుజురాబాద్ నియోజకవర్గంలోని వీణవంక మండల కేంద్రంలో జరిగిన రహస్య సమావేశానికి మీడియాను కూడా అనుమతించలేదు. ఈ సమావేశంలో జమ్మికుంట, హుజురాబాద్ మండలాల సర్పంచులతో విప్, ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి ఏర్పాటు చేసిన బుజ్జగింపుల సమావేశంలో ఎమ్మెల్సీ తన ఆవేదనను వెల్లబోసుకున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. నియోజకవర్గంలో ఏ వర్గానికి చెందినటువంటి.. ఏ కులానికి చెందినటువంటి ఎవరిని కూడా నా ఆత్మసాక్షిగా నేను దూషించలేదని, పనిగట్టుకుని నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి రెండు మండలాలకు చెందిన సుమారు 40మంది సర్పంచులతో తన గోడును వెల్లబోసుకున్నారు. పది రోజుల క్రితం పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ ప్రాంతంలో జమ్మికుంట, ఇల్లందకుంటకు చెందిన 15మంది సర్పంచులు ఒక రహస్య సమావేశం ఏర్పాటు చేసుకుని గ్రామాలలో ప్రజలకు ఏం అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని, చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రావడం లేదని ప్రభుత్వ శాఖల అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు సర్పంచులను దేకడం లేదని, మనం ఏదన్న ప్రత్యామ్నాయంగా రాజకీయ పార్టీని చూసుకోవాలని వాళ్లు నిర్ణయాలు తీసుకున్న విషయం పత్రికల్లో రావడంతో అప్రమత్తమైన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి సంబంధిత సర్పంచులకు సెల్‌ఫోన్ ద్వారా లైన్‌లోకి పోయి రెండోవ సమావేశం జరగకుండా బుజ్జగింపుల కార్యక్రమం చేపట్టిన తెలిసిందే. బుధవారం మొదటి దఫాగా జమ్మికుంట, హుజురాబాద్ మండలాల సర్పంచులను వీణవంకలోని కౌశిక్‌రెడ్డి స్వగృహంలో దఫాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలియవచ్చింది. రాష్ట్రంలో మూడోవసారి హైట్రిక్ ముఖ్యమం త్రిగా బాధ్యతలు చేపట్టబోతున్న కేసిఆర్ ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని, బీఫామ్ వద్ద నియోజకవర్గానికి సంపూర్ణంగా ఉన్నాయని, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు ఎవరు కూడా ఏ విషయంలోనైనా నారాజు కాకుడదని, మీకు అండగా నేను ఉన్నానని, నన్ను నమ్ముండని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. గ్రామాలలో మీరు ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చేందుకు వాటికి నిధులు ప్రభుత్వం నుండి నేను తీసుకువస్తానని, మీకు అందుబాటులో ఉంటానని, ఎవరి మాటలకు మోసపోయి వేరే ఆలోచనలు మీ మనస్సులో రానివ్వకూడదని కౌశిక్‌రెడ్డి సర్పంచులకు విజ్ఞప్తి చేసినట్లు తెలిసింది. ప్రజాసంక్షేమ పథకాలను పూర్తి స్థాయిలో గడపగడపకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నన్ను గెలిపించుకోవల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని, మీ అందరి బాగోగులు, మీ కష్టసుఖాలు, మీ గ్రామాల అభివృద్ధి నాపై ఉన్నదని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసినట్లు తెలిసింది. నాలుగు నెలల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ఆలోపు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు రావల్సిన నిధులను నయాపైసలేకుండా సర్పంచులకు, ఎంపిటిసిలకు, ఇతరప్రజాప్రతినిధులకు అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇప్పిస్తానని భరోసా ఇచ్చినట్లు తెలిసింది. ఒకరిద్దరు సర్పంచులు ప్రభుత్వ విప్‌గా, ఎమ్మెల్సీగా మీరు సర్పంచులను దేకడంలేదని, మాకు విలువ ఇవ్వడంలేదని, కొంతమందికి మాత్రమే ప్రాధాన్యతనిస్తూ మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నావని కొందరు సర్పంచులు గోడు వెల్లబోసుకున్నట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయంగా తెలియవచ్చింది. దానికి స్పందించిన ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి మీలో ఎవరు కూడా అలాంటి భావనలు పెట్టుకోవద్దని మీరంత నాకు రెండు కళ్లలాంటి వారని, మీరే నా బలం, మీరే నాకు ఉన్న బలగం అని కౌశిక్‌రెడ్డి రెండు మండలాల సర్పంచులతో విడివిడిగా ఫోటోలు దిగి, కౌశిక్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేయించుకుని సమావేశం ముగించినట్లు తెలియవచ్చింది. ఈ కార్యక్రమంలో జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాంతో పాటు 40మందికిపైగా సర్పంచులు పాల్గొన్నట్లు తెలుస్తు oది.

## హైదరాబాద్‌లో జరిగే బ్రహ్మగర్జన కరపత్రం పోస్టర్ ఆవిష్కరణ




జగిత్యాల, ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో బుధవారం ఈనెల 9న హైదరాబాద్‌లో సరూర్ నగర్ స్టేడియంలో నిర్వహించబోయే బ్రహ్మగర్జన కరపత్రం పోస్టర్ ఆవిష్కరించారు. జగిత్యాల బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు బాధ్యులు తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్, సభాపతి తిగుళ్ల సూర్యనారాయణశర్మ, కంజర్ల అనంతాచార్యులు, అధ్యక్షులు ఉమాకాంత్‌శర్మ, సంఘ సభ్యులు, బాధ్యులు పాల్గొన్నారు.

## హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ ఎంపికైనా విద్యార్థులు



కోనరావుపేట, ప్రభాతవార్త : కోనరావుపేట మండలం నుంచి హైదరాబాద్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి దూస రఘుపతి తెలిపారు. బుధవారం మండలంలోని కనగర్తి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్ కోటా కింద హకీంపేట పాఠశాలకు 4,5 తరగతుల్లో విద్యార్థుల ప్రవేశాలకు పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పోటీల్లో బాలికలు 24, బాలురు 23 మంది పాల్గొన్నారు. ఈ ఎంపిక పోటీల్లో విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీల నిర్వహణలో హెచ్ఎం మాణిక్యం, పీఈటీలు మొహినొద్దీన్, అజయ్, వనిత, దివ్యలు, విద్యార్థులు ఉన్నారు.

## పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన మండల అధికారులు

ప్రభాతవార్త, ఇల్లందకుంట : రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్‌ల సందర్శన కొరకు బుధవారం ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజీపల్లి, మల్యాల, ఇల్లందకుంట పాఠశాలల పోలింగ్ కేంద్రాలను మండల తహసీల్దార్ సురేఖ సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని కరెంటు, ఫర్నీచర్, నీటి వసతి, టాయిలెట్, వృద్ధుల, దివ్యాంగుల కొరకు రాంపులను పరిశీలించారు. అదే విధంగా ఎన్నికల రోజుకు కావలసిన ఏర్పాట్లను ముందస్తు పరిశీలన చేయడం జరిగిందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపిడీవో వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్‌రావు, ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, పాన్యా నాయక్, ఈశ్వర్‌రెడ్డి, కిషన్‌రావు, రాజయ్య, విజేందర్‌రెడ్డి, రవీందర్, భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అవ్వతోడు..

## పెద్దమ్మతల్లి సాక్షిగా.. ముదిరాజ్‌లను నేను దూషించలేదు..

### వారు నా ఆప్తులు.. విప్, ఎమ్మెల్సీ కౌశిక్...



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాజకీయాలలో నా ఎదుగదలను చూసి కూహన రాజకీయ పార్టీల నేతలు ఒక పథకం ప్రకారంగా నన్ను ఆబాసుపాలు చేయడానికి తప్పుడు ఆడియోలు సృష్టించి నాపై బురద చల్లారని, అవ్వతోడు.. పెద్దమ్మతల్లి సాక్షిగా నేను ముదిరాజ్ సోదరులను నేను దూషించలేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ఆలయంలో అమ్మవారి ఎదుట ప్రమాణం చేసారు.

హుజురాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండలం శ్రీరాములపల్లి గ్రామంలో బుధవారం ముదిరాజ్ కులస్తులు పెద్దమ్మతల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా కౌశిక్‌రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఆలయానికి తన అనుచరులతో చేరుకున్న కౌశిక్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఆలయ నిర్వాహణ ఖర్చుల కోసం లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందించారు. ఆలయ నిర్మాణానికి పది రోజులలో పది లక్షల రూపాయలు మంజూరు చేసి తీసుకువస్తానని ముదిరాజ్ కుల పెద్దలకు, ఆలయ కమిటీ నిర్వాహకులకు కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. రాజకీయ లబ్ధికోసం అభద్రతభావంతో బిఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ఆధారణను చూసి ఓర్వలేక కుట్రలు పన్ని నామీద దృష్ప్రచారాలు చేస్తున్నారని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ముదిరాజ్ కులస్తులను మరి ఏ ఇతర కులస్తులను నేను అనవల్సిన అవసరం నాకు ఎమున్నది..?



మీరంతా నా ఆప్తులు మీ ఆశిష్యులు కోరి మీ శ్రీరాములపల్లి గ్రామానికి వివిధ అభివృద్ధి పనుల కోసం 15 సార్లు వచ్చాను. ముదిరాజ్ కులస్తులంటే నాకు గౌరవం అని కౌశిక్‌రెడ్డి వాపోయారు. రేపు రాబోయేది మూడోసారి మన బిఆర్ఎస్ ప్రభుత్వమే ఏ అభివృద్ధి పనులకైన మీ అవసరాల కోసం మీకు అండగా ఉంటానని కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని ఇంక అనేక కుట్రలు చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం కౌశిక్‌రెడ్డికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట సీనియర్ బిఆర్ఎస్ నేత దేశిని కోటి, గ్రామ సర్పంచ్ మొగిలి, ఉప సర్పంచ్ రవికుమార్, ముదిరాజ్ కులపెద్దలు, ఆలయ కమిటీ నిర్వాహకులు వందలాది మంది ముదిరాజ్ కుటుంబీకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమే

### - ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త :** తెలంగాణలో రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్‌భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొన్న ఖమ్మంలో జరిగిన జనగర్జన సభ గ్రాండ్ సక్సెస్ కావడంతో సిఎం కెసిఆర్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. బిఆర్ఎస్, బిజెపి బంధం బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవీ ప్రకటించడంతో బట్టబయలు అయ్యిందని, కెసిఆర్ తన మిత్రులకు బిజెపి పార్టీలు పదవులు ఇప్పించారని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాకపోతే సింగరేణి ప్రైవేటీకరణ కోసం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన ఎంఎండిఆర్ యాక్ట్‌కు బిఆర్ఎస్ ఎంపీలు ఎలా మద్ధతు తెలిపారని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు 2లక్షల రుణమాఫీ, ఆడ బిడ్డలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇంటికి 5లక్షల సహాయం, ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కలిపి పెన్షన్ 5వేలు, భూమిలేని కూలీలకు ప్రతి ఏడాదికి 12వేల రూపాయలు, ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు 4వేల చొప్పన నిరుద్యోగ భృతి, అమరుల కుటుంబాలలో ఒకరికిఉద్యోగం, అమరుల తల్లిదండ్రులకు 25వేల రూపాయల పెన్షన్ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. సిఎం కెసిఆర్‌కు సింగరేణిలో ఎన్నికలు పెట్టే దమ్ములేదని, రాబోయే రోజుల్లో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్, ఐఎన్‌టియుసి విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని అన్నారు. యూనియన్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అక్బర్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు నర్సింహా రెడ్డి, వికాస్ కుమార్, వడ్డెపల్లి దాస్, మార్కండేయ, సలీం, చిన్నయ్య, చారి తదితరులున్నారు.

# పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు

**-ఆరు గ్రామాల్లో విత్తన దుకాణాల్లో తనిఖీలు**

**-అధిక ధరలకు విక్రయిస్తే ఫిర్యాదు చేయాలి**

**-ఏవో వెంకట్రావమ్మ**

**-వార్త కథనానికి స్పందన**

**కోనరావుపేట,ప్రభాతవార్త :** పత్తి విత్తనాలను అధిక ధరలకు విక్రయించిన, రైతులను మోసం చేసిన లైసెన్స్ రద్దు చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ అన్నారు. బుధవారం కోనరావుపేట మండలం సుద్దాల, కనగర్తి, మామిడిపల్లి,కొండాపూర్, నిమ్మపల్లి, బావుసాయిపేట గ్రామాల్లో విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. బుధవారం 'వార్త' దినపత్రికలో చేను చెడగొట్టి..రెండోసారి విత్తనాలు పెట్టి అనే కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఏవో విత్తన విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి విత్తనాలు ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువగా అమ్మిన, బిల్లులు ఇవ్వకున్నా, నకిలీలు అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా విత్తనాలతో పాటు ఎరువులు, పురుగు మందులు సైతం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలన్నారు. రైతులను మోసం చేయాలని పాల్పడిన, వెంటనే రైతులు సమీపంలో ఉన్న ఏఈవోలకు సమాచారం అందిస్తే, వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పకుండా బిల్లులు



తీసుకోవాలని, ఎంత చెల్లిస్తే, అంతే బిల్లులు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వ్యవసాయాధికారులను సంప్రదించాలని ఏవో వెంకట్రావమ్మ కోరారు.

# సుద్దాల ఉత్తమ ప్రధానోపాధ్యాయులకు సన్మానం



**కోనరావుపేట,ప్రభాతవార్త :** కోనరావుపేట మండలం సుద్దాల జడ్పీ ఉన్నత పాఠశాల ఉత్తమ ప్రధానోపాధ్యాయుడు గంద్ర దేవేందర్‌రావును ఘనంగా సన్మానించారు. బుధవారం స్థానిక పాఠశాలలో ఎస్ఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో హెచ్ఎంను శాలువా కప్పి, ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ హెచ్ఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన కృషి వల్ల విద్యార్థులు విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించారని అన్నారు. అందుకే తన కృషిని గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ ప్రధానోపాధ్యాయుడిగా గురించిందన్నారు. ఇలాంటి ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో ఉండడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాశవేణి మమత, ఎస్ఎంసీ చైర్మన్ ఎరవెల్లి విజయ్, నాయకులు కాశవేణి మహేష్‌యాదవ్,ఉప్పుల అంజయ్య.దొబ్బల నరేష్,ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



# వర్షాకాలంలో సంక్రమించే వ్యాధులపై అవగాహన



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గనిపై ఉద్యోగులకు రామగుండం ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్ ఆధ్వర్యంలో వర్షాకాలంలో సంక్రమించే సీజనల్ వ్యాధులపై బుధవారం అవగాహన కల్పించారు. వర్షాకాలంలో దోమల నుంచి సంక్రమించచే డెంగీ, మలేరియా, చికున్ గున్య, జపనీస్ ఎంకెఫలైటిస్ వంటి వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యల గురించి ఆర్జీ 1 ఏరియా ఆరోగ్య అధికారి డాక్టర్ ఎన్.సుమన్ ఉద్యోగులకు వివరించారు. ముఖ్యంగా డెంగీ వ్యాధి సంక్రమణ, దాని లక్షణాలు, డెంగీ జ్వరం రాకుండా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో గని మెనేజర్ డి.రమేష్‌బాబు, గని ఫిట్ సెక్రటరీ సుంకరి నారాయణ, ఇతర అధికారులు, సూపర్ వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# దేశంలో రోజుకో కుంపటిఇ రగిలిస్తున్న కాంగ్రెస్

**- అధ్యక్ష మార్పు సామాజిక సమీకరణే**
**- తెలంగాణాలో గెలుపే అంతిమ లక్ష్యం**
**- 8న వరంగల్లో మోదీ సభ**
**- బిజెపి నేత గుజ్జల వెల్లడి**



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దినదిన గండం నూరేళ్ళు అన్నట్టు మారిందని, తెలంగాణాలో మూడో స్థానానికే ఆ పార్టీ పరిమతం కానుందని,మెజారిఈ స్థానాలతో బిజెపి అధికారంలోకి రానుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి అన్నారు. కాజిపేటలో ఏర్పాటు చేయనున్న రైల్వే కోచ్ ఫ్యాక్టరి శంకుస్థాపనకు ఈ నెల 8న రానున్న ప్రధాని నరేంద్రమోదీ సభ సన్నాహక సమావేశం బుధవారం గుజ్జల నివాసంలో నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ,సామాజిక సమీకరణల్లో భాగంగానే బిజెపి నూతన అధ్యక్షుడిగా కిషన్‌రెడ్డి,రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మనుగా ఈటెల రాజేందర్ నియామకం జరిగిందన్నారు. వీరి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలందరు సైనికుల వలే పనిచేయాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ చేతిలో తెలంగాణ ప్రజలు చిక్కుకొని విలవిలలాడుతున్నారని విమర్షించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్ల రోకో కుంపటి రగులుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు పార్టీలతో ప్రజలకు ఉపయోగం ఏమీ లేదని స్పష్టం చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలన తీరును ప్రపంచదేశాలు హర్షిస్తున్నాయని,ఆయన నేత్రుత్వంలో పార్టీని మరింత ముందుకు తీసుకుపోతామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలోని 13 అసెంబ్లి స్థానాలను కైవసం చేసుకునే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణలో గెలుపే అంతిమ లక్ష్యంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. పూర్వ అధ్యక్షుడితో కలిసి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామని వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 8న కాజిపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు విచేస్తున్న మోదీ సభకు కార్యకర్తలను భారీగా తరలించనున్నట్లు వివరించారు. తెలంగాణకు నూతన నియామాకాలు చేపట్టిన కేంద్ర పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య,మాజీ జిల్లా అధ్యక్షులు మీస అర్జునరావు,నాయకులు కౌశిక్ హరి,కర్రె సంజీవరెడ్డి,కాసర్ల జనార్ధన్‌రెడ్డి,ఠాకూర్ రాంసింగ్,పిన్నింటి రాజు,వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, పల్లె సదానందం,పర్శ సమ్మన్న, అది కేశవరావు,ఎండి ఫహీం,శ్రీనివాస్‌గౌడ్,ముస్త్యాల సంతోష్,గుడ్ల వెంకటేష్,జంగ శ్రీనివాస్‌రెడ్డి, మౌటం నర్సింగం,పెండ్యాల కుమార్,చాతరాజు నగేష్,కాసంగొట్టు విజయ్,పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల విక్రయాలు

**- పట్టుకున్న ఏబివిపి నేతలు**
**- అదనపు కలెక్టరుకు ఫిర్యాదు**



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని పల్లవి మోడల్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న పాఠ్యపుస్తకాలు,యూనిఫాములను ఏబివిపి నేతలు బుధవారం పట్టుకున్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టరు లక్ష్మీ నారాయణకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ అజయ్ మాట్లాడుతూ లాభార్జనే ధ్యేయంగా పుస్థకాల ధరలను రెట్టింపు చేసి విక్రయిస్తూ,విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినా ఆనీ సరైన స్పందన ఇవ్వలేదని,పాఠశాల గదిని సీజ్‌చేయడానికి వచ్చిన సిఆర్పి పాఠశాలకు మద్దతుగా నిలిచారని అభ్యంతరం తెలిపారు.అనుమతి ఉన్న చోట కాకుండా మరో చోట తరగతుల నిర్వహిస్తున్నారని తెలిపారు.బిల్డింగుకి ఫైర్ సేఫ్టీ,వెంటిలేషన్ లేక విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాఠశాల గుర్తింపు వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వేల్పుల నాగచంద్ర,కీసరి మనీష,జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్,నాయకులు సందనవేని ఓమేష్,రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు రాజకీయంగా చైతన్యం కావాలి



**ఎలిగేడు,ప్రభాతవార్త :**

దేశ జనాభాలో 52 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా చైతన్యవంతమై రాజ్యాధికారి సాధించాలని జాతీయ బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయణ అన్నారు. బుధవారం పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా గాజుల రమేష్ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రంగంలో జరుగుతున్న అన్యాయాలపై వారికి అవగాహణ కల్పించి జనాభా ప్రాతి ప్రాదికన రాజకీయ పార్టీలు సీట్లను కేటాయించేలా ఒత్తిడి తీసుకురావడానికి బీసీలను చైతన్యమంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన పూనం ప్రసాద్‌గౌడ్,రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు వింజమూరి సురేష్,కార్పొరేషన్ ప్రెసిడెంట్ గుండారపు శ్రీనివాసలతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజస్వామ్యానికి వన్నె తెచ్చిన అల్ఫోర్స్ హౌస్ ఎలక్షన్స్



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:**

ఎన్నికలు ప్రజాస్వామ్య దేశాలలో చాల నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తున్నాయని, ఎన్నికల ద్వారానే ప్రజలకు చేరువవుతామని, సమాజ సేవ చేయాలనే కోరిక నెరవేరుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్‌నెక్స్ట్ ప్రాంగణంలో ఎన్నికల వాతావరణం తలపించే విధంగా పలు ప్రోటోకాల్‌ను పాటిస్తూ ఏర్పాటు చేసినటువంటి హౌజ్ ఎలక్షన్స్ ప్రక్రియ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు విద్యార్థులతో ముచ్చటించి ఎన్నికల అవశ్యకతను వివరించారు. ఓటు హక్కు నిర్వర్తించే తీరు స్పష్టంగా తెలియజేశారు. పాఠశాలలో తేజస్, సరస్, ధృవ, లక్ష్య విద్యార్థులు నాయకత్వ లక్షణాలను బలపర్చడానికై ప్రత్యేక నాటికను రూపొందించి, ప్రదర్శించి సభికులను అహుతలను చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 320 మంది ఔత్సాహికులు ఉత్సమాన్ని ప్రదర్శించి పోటీలో పాల్గొని కేటాయించిన గుర్తులను ప్రచారం చేసుకొని ఓట్లను అభ్యర్థించారు. ప్రత్యేకంగా వారు ప్రదర్శించిన ఓటు – విలువైన హక్కు, ఓటు వేయకపోతే కోల్పోతాం– మన హక్కు నృత్యాలు సభికులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాయింట్ సర్వేకు సహకరించండి



**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడలోని వక్ఫ్ బోర్డు స్థలాల జాయింట్ సర్వేకు సహకరించాలని కోరుతూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్‌పెక్టర్ నజీముద్దీన్ బుధవారం వేములవాడ రెవెన్యూ అధికారులను కలిశారు. పట్టణంలోని చెక్కపల్లి రోడ్డులో గల 107 సర్వే నంబర్ అలాగే పట్టణంలోని 1348, 1349, 974, 289లలో వక్ఫ్ బోర్డు స్థలాలపై అధికారులకు వివరించారు. డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ముస్లింలకు చెందిన వక్ ్ఫ భూములను సర్వే చేసి ముస్లింలకు అందించాలని రెవెన్యూ అధికారులను కోరారు. సర్వే నెంబర్ 107లో వక్ ్ఫ భూములను ఆక్రమించినట్లు తెలుస్తోందని అధికారులు ఆలస్యం చేయకుండా విచారణ చేపట్టి జాయింట్ సర్వే కోసం సమయం ఇవ్వాలని కోరారు. వారి వెంట పట్టణ ముసిల ం కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ వలీ ఉన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

**- రిమాండ్‌కు తరలింపు**

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ పట్టణ పరిధిలోని శాభాష్‌పల్లి గ్రామ సర్పంచ్ పండుగ ప్రదీప్ అనే వ్యక్తిని కులం పేరుతో దూషించి బెదిరించిన అన్నబోయిన తిరుపతి యాదవ్ అలియాస్ ఏటీ యాదవ్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి తెలిపారు. కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నివారించండి



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

కాల్వశ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి,కిష్టంపేట గ్రామాలలో బుధవారం ప్లాస్టిక్ వాడకం నివారణలో భాగంగా కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ సేవాదళం నాయకులు క్లాత్ సంచులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలనే సంకల్పంతో ఇంటి ఇంటికి వెళ్లి క్లాత్ సంచులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తూ,ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని సంచులను పంపిణీ చేస్తూ ప్రజలను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవాదలం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు దండే వెంకేశ్వర్లు,జిల్లా ప్రధాన కార్యదర్శి చాతళ్ళ కాంతయ్య,జిల్లా నాయకులు బొద్దుల సాయినాథ్,చిప్ప శ్రీకాంత్,బత్తిని మహేష్‌గౌడ్,ఏగోలపు నాగరాజు,కైలాసం,తదితరులు పాల్గొన్నారు.

## టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు సర్టిఫికెట్స్ తీసుకోవాలి డీఈవో మాధవి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఫిబ్రవరి 2023 లో జరిగిన టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్ డ్రాయింగ్ లోయర్ అయ్యర్ పరీక్షలు రాసి ఉత్తీర్ణులైన వారు పాస్ సర్టిఫికెట్స్ తీసుకోవాలని పెద్దపల్లి డీఈవో మాధవి తెలిపారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్,ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీ వెంట తెచ్చుకోవాలని సూచించారు.

### ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడి నియంత్రించలేని

# విద్యాశాఖ అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు చేసే ఫీజుల దోపిడి, పాఠ్యపుస్తకాల వ్యాపారం యధేచ్ఛగా జరుగుతున్న ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని అవేవి పాఠశాలల యాజమాన్యాలు చేసే ఫీజుల దోపిడిని నియంత్రించలేదని, విద్యాశాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యాసంవత్సరం ప్రారంభమై నూతన విద్యాసంవత్సరంలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు ప్రభుత్వ విద్యాసంస్థలలో అడుగడుగునా సమస్యలే స్వాగతం పలుకుతున్నాయని ఈ క్రమంలో ప్రైవేటు విద్యాసంస్థలకు ఆశ్రయించిన విద్యార్థుల వద్ద ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను వసూలు చేస్తూ నేటికీ నోటీస్ బోర్డులపై ఫీజు వివరాలను నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాసంస్థలపై ప్రభుత్వ విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో దీనికి సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు, పుస్తక వ్యాపారస్థులు కుమ్మక్కై ప్రాథమిక విద్యాభ్యాస పుస్తకాలను సైతం ఆకాశానంటే ధరలకు విక్రయించి లక్షల రూపాయలను సొమ్ము చేసుకునే వీరిపై విద్యాశాఖ అధికారులు నోరు మెదపకపోవడంతో అంతర్యం ఏమిటని అన్నారు. ప్రభుత్వ బడుల్లో సౌకర్యాలు లేక ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు భరించలేక ప్రైవేటు విద్యాసంస్థల ఫీజులు భరించలేక పేద విద్యార్థుల విద్యకు దూరమవుతున్నారని తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని చేసి ప్రైవేటు విద్యాసంస్థల దోపిడికి కళ్ళెం వేయాలని అన్నారు. విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాల దోపిడికి కళ్ళెం వేయాలని అన్నారు. విచ్చలవిడిగా పాఠ్యపుస్తకాల వ్యాపారం చేసే వ్యాపారస్థులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ధరలు నియంత్రించి విక్రయించుకోవాలని ప్రతి ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం ఉచిత విద్యను అమలు చేయాలని లేని పక్షంలో పిడిఎస్‌యు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు.

## జమ్మికుంటలో మండల స్థాయి క్రీడా పాఠశాల విద్యార్థుల ఎంపిక



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలో బాల, బాలికలకు జిల్లా క్రీడ పాఠశాల ద్వారా ఎంపిక కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట బాలుర పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంపిక కార్యక్రమంలో 4,5వ తరగతికి సంబంధించిన విద్యార్థులు ఎన్నిక కమిటి సమక్షంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిజిపేట్ ప్రెసిడెంట్ ఎస్. సారయ్య హజరాయ్యరు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో జరిగిన మండల స్థాయి క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలల్లో జమ్మికుంట మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... చదువు ద్వారా విజ్ఞానాన్ని, ఆటల ద్వారా శారీరక ధృడత్వాన్ని పొందవచ్చని తద్వారా సంపూర్ణ వ్యక్తిగా జీవించవచ్చునని అన్నారు. 4వ తరగతి పూర్తి చేస్తున్న బాల, బాలికలకు జిల్లా క్రీడా పాఠశాలల ద్వారా ఎంపిక చేసి అక్కడ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడ పాఠశాలకు ఎన్నికైన విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు వారికి అభిరుచి ఉన్న ఆటలలో శిక్షణ ఇస్తూ వారి సర్వోన్నతాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని ఇట్టి చక్కటి అవకాశాన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకుని వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం మాట్లాడుతూ.... మన ప్రాంత పిల్లలకు చక్కటి అవకాశామని, దీనికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జమ్మికుంట మండల స్థాయి క్రీడ పాఠశాల కన్వీనర్ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, శేఖర్, సత్యనారాయణ, శ్రీను, సుమన్, ఉమా, తిరుమల, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## టెక్నికల్ సర్టిఫికేట్ కోర్సు ఉత్తీర్ణులైన వారు సర్టిఫికేట్ తీసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

జిల్లాలో ఫిబ్రవరి 2023లో జరిగిన టెక్నికల్‌సర్టిఫికేట్ కోర్సు డ్రాయింగ్ లోయర్, హయ్యర్, టైలరింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులైన వారు తమ పాస్ సర్టిఫికేట్‌లను జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం నుంచి పొందాలని డిఈవో డి.మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులు కార్యాలయ పని దినాలలో హాల్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ సమర్పించి, పాస్ సర్టిఫికేట్‌లను పొందాలని డిఈవో డి.మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

## పోలింగ్ బూత్‌లను పరిశీలించిన అధికారుల బృందం



**మల్యాల, ప్రభాత వార్త:**

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఇప్పటికే ఎన్నికల కసరత్తు మొదలైంది. ఈ మేరకు మల్యాల మండలంలో బుధవారం పోలింగ్ కేంద్రాలను అధికారులు బృందం పరిశీలన జరిపారు. మండల వ్యాప్తంగా 53 పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటిలో కరెంటు, ర్యాంపులు, గదుల కండిషన్, నీటి వసతి పై వివరాలను నమోదు చేశారు. పోతారంలో గల ప్రభుత్వ పాఠశాలలో రెండు గదులు వర్షానికి ఉరుస్తున్నందున వాటి స్థానంలో ఇదే పాఠశాలలో మరో రెండు గదులను కేటాయించాలని నిర్ణయించారు. అంతేకాకుండా ఆయా కేంద్రాలలో చిన్నపాటి మరమత్తు పనులను కూడా గుర్తించారు. పోలింగ్ బూతుల స్థితిగతులపై పూర్తిస్థాయిలో నివేదికపై అధికారులకు అందజేస్తామని మల్యాల తహశీల్దార్ సుజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వెంకటేశం, మండల రెవెన్యూ అధికారి తిరుపతి, విద్యాధికారి శ్రీనివాస్, పంచాయతీ అధికారి వాసవి, మండల పంచాయతీ రాజ్ ఏఈఈ జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని అంజన్నకు ముడుపు

**మల్యాల, ప్రభాత వార్త:**

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరవాలని కోరుతూ బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ముత్యంపేట చెరుకు రైతు సంఘం అధ్యక్షులు మామిడి నారాయణ రెడ్డి శ్రీ స్వామివారిని దర్శించుకుని ముడుపు కట్టారు. ఎన్నో ఏళ్ళుగా మూతపడ్డ షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించాలని కోరుకుంటూ అంజన్న సన్నిధిలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కిసాన్ సంఘ అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ నాయకులు శ్రీనివాస్, మల్లేశం, శశిధర్, సంతోష్, అశోక్ యాదవ్, రవి గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణాచారి, తూకుంట్ల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.






## పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్‌తో తిరిగి పొందవచ్చు

### - గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**




పోగొట్టుకున్న, దొంగిలించబడ్డ ఫోన్‌ను సిఇఐఆర్ పోర్టల్ నమోదు చేసుకుంటే తిరిగి పొందవచ్చని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ తెలిపారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూలపల్లి గ్రామానికి చెందిన పిడుగు రామస్వామి తన ఫోన్‌ను ఓసిపి 1 సైల్ ఆఫీస్‌కు వెళ్లే దారిలో పోగొట్టుకున్నాడు. దీనిపై గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించగా, వారు సిఈఐఆర్ పోర్టర్‌లో వివరాలు నమోదు చేశారు. ఈ క్రమంలో ఫోన్‌ను గుర్తించి టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ చేతుల మీదుగా రామస్వామికి బుధవారం అప్పగించారు. పోయిన ఫోన్ విలువ సుమారు 20వేల రూపాయలు ఉంటుందని, సెల్‌పోన్‌ను గుర్తించి, అప్పగించినందుకు ఈ సందర్భంగా రామస్వామి పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## వంద గుంటలు... రూ.30 కోట్ల డీల్ ?

- రంగంలోకి దిగిన బిగ్ షాట్
- నాయకుల హల్‌చల్
- పట్టణంలో ఆసక్తికరమైన చర్చ
- గోదావరిఖనిలో రియల్ దందాలు



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

గోదావరిఖని-దుర్గానగర్ ఇప్పుడు హాట్ టాపిక్... వంద గుంటలు... రూ.30 కోట్ల సెటిల్మెంట్... పట్టణమంతా ఆసక్తి కరమైన చర్చ... పట్టణంలో చోటా మోటా నుంచి లీడర్లు అంతా ఇదే చర్చ... ఇదే పనిలో ఉన్నట్లు కనిపిస్తుంది. బడా నాయకులు పట్టణంలో ఇటీవల బిగ్ షాట్‌గా అవతరించిన ఎన్టీపీసీ ప్రాంతానికి చెందిన ఒక ప్రముఖ వ్యాపార వేత్త ఈ రియల్ దందాలో ప్రముఖ పాత్ర ఉన్నట్లు సమాచారం. ఇదంతా దుర్గానగర్‌లోని భూవివాదం పాతదే అని అంటున్నారు. ఈ విషయంపై పలు రకాల రాజకీయ పార్టీల నాయకులు సైతం జోక్యంచేసుకోవడం వల్ల ఈ అంశం చర్చనీయాంశం అయ్యింది.

## తెలంగాణ బిసి సంక్షేమ కమిటీ సమావేశం

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో బిసి కులాలకు అలమవుతున్న రిజర్వేషన్లు, సంక్షేమ పథకాలపై బుధవారం అసెంబ్లీలోని సమావేశ మందిరంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ బిసి సంక్షేమ కమిటీ సమావేశంలో చర్చించారు. కమిటీ చైర్మన్, షాదనగర్ ఎమ్మెల్యే అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిటీ సభ్యులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డితోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

### డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో

# ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా



**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలో ఇల్లులేని నిరుపేదలందరికీ వెంటనే డబుల్ బెడ్‌రూంలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ఇల్లులేని నిరుపేదలందరితో కలిసి బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం డివిజన్ కన్వీనర్ ఎర్రవెల్లి నాగరాజు మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఇప్పటివరకు ఒక్క నిరుపేదను కూడా గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇచ్చిన పరిస్థితి లేదని ఇప్పటికే నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన రమేష్‌బాబు ఇన్ని సంవత్సరాల కాలంలో ఏ ఒక్క నిరుపేదకు కూడా ఎందుకు డబుల్ బెడ్‌రూం కట్టి ఇవ్వలేదని ప్రశ్నించారు. వేలాది మంది నిరుపేదలు సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో అద్దెకు ఉంటూ జీవనం గడుపుతున్నారని వారికి సొంతింటి కల ఎప్పుడు నెరవేరుతుందని అన్నారు. ఇప్పటికే సీపీఎం ఆధ్వర్యంలో పలు దఫాలుగా ఆందోళనలు నిర్వహించామని అధికారులకు సైతం వినతిపత్రాలు అందజేశామని కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నారు. పేదల పట్ల టీఆర్ఎస్ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూంలు ఇవ్వకపోతే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెబుతామన్నారు. వెంటనే ఇల్లులేని నిరుపేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇచ్చి ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల భవిష్యత్తులో ఇల్లులేని నిరుపేదలతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు ముట్టడి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్ పాల్గొన్నారు.

## మండల ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రామ దేవతల పండుగ

**- జెండా ఊపి ట్రాక్టర్ ర్యాలీ ప్రారంభించిన బొల్లి రామ్మోహన్**



**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండల ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతల పండుగను ట్రాక్టర్ ర్యాలీతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ట్రాక్టర్ల ర్యాలీకి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు, కార్మికులు దేవతల ఆశీస్సులతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ట్రాక్టర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుంజె అంజి, గౌరవ అధ్యక్షుడు జంగపల్లి శేఖర్, భాస్కర్, వార్డు మెంబర్లు బాలకిషన్, రెడ్డి పర్శరాములు, లక్ష్మారెడ్డి, ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లు పాల్గొన్నారు.

## చందుర్తి సెస్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి సెస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కార్తీక్‌ను సస్పెండ్ చేస్తూ సెస్ ఎండీ రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేశారు. చందుర్తి సెస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కార్తీక్ గత పాలకవర్గంలో విద్యుత్ కనెక్షన్ల మంజూరు కోసం డబ్బుల చెల్లింపులో పెద్ద ఎత్తున అక్రమాలకు పాల్పడినట్లు అధికారుల విచారణలో తేలడంతో సస్పెండ్ చేసినట్లు తెలిసింది. గత పాలకవర్గం చేసిన తప్పులను సెస్ నూతన పాలకవర్గం, అధికార యంత్రాంగం సీరియస్‌గా తీసుకొని చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే మల్యాల లైన్‌మెన్ రాజు కూడా సస్పెండ్‌కు గురయ్యారు. గతంలో పనిచేసిన సెస్ డైరెక్టర్ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని ఇందుకు సహకరించిన సిబ్బందిపై చర్యలకు పూనుకుంటున్నారు. ఇదిలా ఉండగా చందుర్తిలో పనిచేస్తున్న కొంతమంది లైన్మెన్‌లపై వేటుపడే అవకాశం ఉందని తెలిసింది. ఈ విషయమైనా సెస్ ఏఈ రాకేష్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా చందుర్తి సీనియర్ అసిస్టెంట్ కార్తీక్ సస్పెండ్ గురైంది వాస్తవమేనని ఇంకా ఉత్తర్వుల కాపీ తమకు అందలేదన్నారు.

## అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

**- వేడుకల్లో పాల్గొన్న బొల్లి రామ్మోహన్**

**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
తంగళ్లపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీ సారంపల్లి ప్లాట్లలో పోచమ్మ బోనాలు బుధవారం మహిళలు అత్యంత వైభవంగా తీశారు. ఈ బోనాల పండుగ మహోత్సవంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బొల్లి రామ్మోహన్ పాల్గొని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తమ పిల్లా పాపలను చల్లగా చూడాలని, వర్షాలు సకాలంలో కురవాలని, పాడి, పశువులు బాగుండాలని పోచమ్మ తల్లికి మహిళలు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మధుకర్(చోటు), దాసరి లింగం, గౌడ రాజమహేందర్, గాలి సత్యం, కారంపూరి ప్రశాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ యువజన నాయకున్ని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు



**తంగళ్లపల్లి, ప్రభాతవార్త :**
సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకుడు సుంకపాక మనోజ్ తండ్రి రాజయ్య ఇటీవల మరణించగా బుధవారం విలాసాగర్‌లో మనోజ్‌ను సిరిసిల్ల ఏఎంసి మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఉపాధ్యక్షులు ముత్యంరెడ్డి, రవీందర్‌రెడ్డిలు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## ఫీజుల దోపిడీ అరికట్టాలి....

**-విద్యాశాఖ అధికారులకు బీసీ విద్యార్థి సంఘం వినతి**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఎంఈవోకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులను అధిక ఫీజులతో వేధిస్తున్నారని బుక్స్ యూనిఫామ్స్ పేరుతో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 30 వేల నుండి లక్ష వరకు వసూలు చేస్తున్నారని ఇంతవరకు ఫీజుల బోర్డులను పాఠశాలలో ఏర్పాటు చేయలేదన్నారు. విద్యను వ్యాపారం చేస్తున్నారని వెంటనే పాఠశాలల తీరును మార్చుకోకపోతే ధర్నాలు చేస్తామన్నారు. ముఖ్యంగా స్థానిక ఎంఈవో ఎందుకు ఆఫీసులో ఉండడం లేదని ప్రైవేటు పాఠశాలలు ఎంఈవోకు లోపాయకారి ఒప్పందం ఉందని ఎంఈవో లేకపోవడంతో ఇంచార్జి ధనుంజయ్‌కు వినతిపత్రం అందించినట్లు తెలిపారు.



## ఆరోగ్య అవగాహన సదస్సు



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో గ్రామ ఆరోగ్యం, పరిశుభ్రత, న్యూట్రిషన్ కార్యక్రమంపై బుధవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, పౌష్టికాహారం తదితర వాటిపై అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలను నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. తక్కువ బరువు ఉన్న శిశువులను గుర్తించి అదనపు పోషకాహారాన్ని అందిస్తామని అంగన్వాడీ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బద్దిపోచమ్మకు ఘనంగా వ్యాపారుల బోనాలు



**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**
వేములవాడ పట్టణంలో బుధవారం పట్టణ జనరల్ స్టోర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. సభ్యులు రాజన్న ఆలయం నుండి పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా బద్దిపోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుందారపు శ్రీనివాస్, వసుల శ్రీనివాస్, చిలుక హన్మాండ్లు, శ్రీనివాస్ మల్లేశం, అనిల్, జనరల్ స్టోర్ యజమానులు పాల్గొన్నారు.

# అపోలో రిచ్ హాస్పిటల్ మరొకసారి అత్యాధునిక వైద్యశాస్త్ర చికిత్స



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:
గుండె జబ్బుల శాస్త్ర చికిత్సలో, వైద్యంలో ఉత్తర తెలంగాణలోనే పేరు ప్రఖ్యాతిగాంచిన అపోలో రిచ్ హాస్పిటల్ కరీంనగర్ మరొకసారి అత్యాధునిక వైద్యశాస్త్ర చికిత్సకు వేదికగా మారింది. వివరాలలోకి వెళితే కాశట్టి శ్రీనివాస్, అంజలి దంపతుల పెద్ద కుమార్తె అయిన కే.సాయిశ్రీ 14 సంవత్సరాల వయస్సు కొత్తపల్లి ఆల్ఫోర్స్ పాఠశాలలో 9వ తగరతి అభ్యసిస్తుంది. జూన్ 28న పాఠశాలలో పాప కాశెట్టి సాయిశ్రీ తీవ్ర అస్వస్థతకు గురైన ఎడల కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడ వైద్య పరీక్షలు చేసిన వైద్యులు పాప మెదడులోని రక్తకణాలలో రక్తం గడ్డకట్టి కుడికాలు, కుడి చెయ్యి చచ్చిపడి పోగా మాట కూడా రాని పరిస్థితి ఎర్పడింది. ఇది గమనించిన వైద్యులు పాపను హుటాహుటిన అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్‌కు మెరుగైన వైద్యం గురించి తరలించడం జరిగింది. డాక్టర్ సంజయ్‌కుమార్ కామిన్వార్ నరాల వైద్య నిపుణులు, డాక్టర్ అనిల్‌కుమార్ ముల్బూర్ ప్రముఖ గుండె వైద్య శాస్త్ర చికిత్స నిపుణుల వైద్య బృందం పర్యవేక్షణలో పా మెదడులోని రక్తం గడ్డలను ఇటీవల కాలంలో అపోలో రీచ్ హాస్పిటల్ దిగుమతి చేసుకున్న ఫిలిప్స్ అజ్యూరియన్ క్యాతల్యాబ్ సాంకేతిక సహాయంతో సెరబ్రల్ ఆంజియోగ్రఫీ, మెకానికల్ త్రంబెక్టమీ అనే ప్రత్యేక పద్ధతి ద్వారా డాక్టర్ సంజయ్‌కుమార్ కామిన్వార్ మెదడులో శాస్త్ర చికిత్స నిర్వహించి రక్తం గడ్డల గడ్డ కట్టడానికి గల కారణాలు అత్యవసరంగా అన్వేషించిన ఎడల పాపకు గుండె లోపల ఎల్.ఏ మిక్జోమా అనే అరుదైన గుండెలోని కణతి డాక్టర్ అనిల్‌కుమార్ మూల్బూరు, కార్డియాలిస్టుల వైద్య బృందం గుర్తించడం జరిగింది. వెనువెంటనే అదే రోజు పాపకు గుండెలోపల కణతి తొలగించడానికి శాస్త్ర చికిత్స నిర్వహించడం జరిగింది. శాస్త్ర చికిత్స అనంతరం పాప పూర్తిగా కోలుకొని తిరిగి సాధారణ స్థితికి చేరుకుందని వైద్యులు తెలియజేశారు. హాస్పిటల్ పరిపాలకులు డాక్టర్ నాగ సతీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇలాంటి అరుదైన శాస్త్ర చికిత్సలు అపోలో రీచ్ హాస్పిటల్ లాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగిన, అత్యంత నిష్ణాతునులైన వైద్యులు ఉన్నచోటనే సాధ్యమవుతుందని, గుండె జబ్బులకు పేరుగాంచిన అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్ ఈ మధ్యకాలంలో గడిచిన మూడు నెలల నుండి పక్షవాత సంబంధిత రోగులకు కూడా సకాలంలో హాస్పిటల్‌కు తీసుకోరాగలిగితే డిఎస్ఏ, మెకానికల్ త్రాంబేటమి, ఇంట్రా వాస్కులర్ త్రంబలైజేషన్, అన్యురిసమల్ కాయిలింగ్ లాంటి ఆధునిక పద్ధతుల ద్వారా సూక్ష్మ శాస్త్ర చికిత్సలు నిర్వహించి రోగులను శాశ్వత అంగవైకల్యం నుండి, ప్రాణాపాయ స్థితి నుండి కాపాడడం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్ లాంటి మహా నగరాలకే పరిమితమైన ఈ మెదడు సంబంధించిన సూక్ష్మ శాస్త్ర చికిత్సలు మొట్టమొదటిసారిగా అందుబాటులోకి వచ్చిన అత్యాధునిక వైద్య, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో, డాక్టర్ సంజయ్‌కుమార్ వైద్య బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇలాంటి శాస్త్ర చికిత్సలు ఉత్తర తెలంగాణలో మొట్టమొదటిసారిగా అపోలో రీచ్ హాస్పిటల్‌లోనే నిర్వహించడం జరుగుతుందని ఆయన పత్రికాముఖంగా వివరించడం జరిగింది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని పక్షవాతం అని తెలిసిన వెంటనే సరైన వైద్యం అందించి శాశ్వత అంగవైకల్యం నుంచి రోగులను కాపాడాల్సిందిగా కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల సమస్యల పరిష్కారానికై కలెక్టర్‌కు టిఆర్టిఎఫ్ విజ్ఞప్తి



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:
ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలని, అలాగే పాఠశాలల్లో పూర్తిస్థాయిలో స్కావెంజర్ల నియామకం జరపాలని, ఈ విద్యాసంవత్సరంలో పార్ట్ టైం ఇన్‌స్పెక్టర్ రెన్యువల్, ఐఈఆర్‌పీల రెన్యువల్ ఉత్తర్వులు ఇప్పించాలని బుధవారం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగర్వాల్‌ని కలిసి ప్రాతినిధ్యం చేయనైనది అలాగే పాఠశాలల్లో సర్ ప్లస్‌గా ఉన్న టీచర్లను అవసరం ఉన్న పాఠశాలలకు సర్దుబాటు చేయుటకు అనుమతించాలని, కలెక్టర్ కార్యలయంలో టిఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నందికొండ విద్యాసాగర్, చింతపల్లి అశోక్‌రావులు కలిసి ప్రతినిధ్యం చేయడం జరిగింది. ఈ మేరకు కలెక్టర్ పాఠశాలల్లోని సమస్యలను త్వరలోనే పరిష్కరించుటకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై నిషేదాజ్ఞలు కొనసాగింపు
### -కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:
సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈనెల 31 వరకు పొడిగించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం పియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాధులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

#### -డిజెలపై నిషేధాజ్ఞలు పొడిగింపు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగించడం జరిగిందని పోలీస్ కమీషనల్ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్‌ల వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఎసిపిల అనుమతి పొందాలని సూచించారు. ఏఏ ప్రాంతాల్లో ఏమేరకు ఏ స్థాయిలో మైక్ సెట్లు వినియోగించాలో పరిమితులున్నాయని పేర్కొన్నారు. కమీషనరేట్ పరిధిలో ఇప్పటి వరకు డిజెల వినియోగంపై యజమానులకు అవగాహన కల్పించడం జరిగిందని, పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని, నిషేదాజ్ఞలు ఉల్లఘించే వారిపై ఐపిసి 188, హైదరాబాద్ నగర పోలీసుచట్టం, ఫసలి నిబంధనలనుసరించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్



కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:
గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రవేశపెట్టే పథకాలను ప్రతి ఇంటికి కరపత్రం ద్వారా తెలియజేస్తూ నగర కాంగ్రెస్ నాయకులు గణేష్ నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రజల మద్దతు కోరుతూ ఇంటింటికి పథకాలతో కూడిన కరపత్రం అందజేస్తున్నామని అన్నారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తోందని ప్రభుత్వాన్ని మార్చాల్సిన అవసరం ఉందని నియంత పాలన నుండి విముక్తి పొందాలని అంటున్నారని నరేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని చంద్రయ్య గౌడ్, బద్ధం మోహన్‌రెడ్డి, కుర్ర పోచయ్య, గడ్డం విలాస్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, ముక్క భాస్కర్, షబానా మహమ్మద్, దన్న సింగ్, ముల్కల కవిత, షేక్ శేహెన్ష, ఎగ్గడి శారద, నెల్లి నరేష్, నాగుల సతీష్, వంగళ విద్యా సాగర్, నదీమ్, శ్రీకర్, హనీఫ్, శారద, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎదురులేని శక్తిగా బిజేపి
## - బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రంలో బిజేపి ఎదురులేని శక్తిగా ఉందని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ అన్నారు. గడిచిన నాలుగు సంవత్సరాలలో బిజేపి రాష్ట్రంలో ఒక శక్తిగా ఎదిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విదానాలను తిప్పికొట్టడంలో బిజేపి క్రీయశీలకంగా నిలిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. రానున్న అసెంబ్లి ఎన్నికలలో బిజేపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. ఉద్యోగ ప్రకటనలు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ఎన్నికలకు ముందు నామమాత్రంగా ఉద్యోగాల ప్రకటనలు విడుదల చేయడం సరికాదన్నారు. రానున్న ఎన్నికల్లో నిరుద్యోగ శక్తి బిఆర్ఎస్‌ను గద్దె దించుతాయని అన్నారు.

# హరినామ సంకీర్తనలో కాట్నపల్లి బృందం

చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ భక్తాంజనేయ భజన మండలి బృందం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుమల తిరుపతి దేవస్థానంలో నిర్వహించిన అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొని భజన నిర్వహించారు. భక్తాంజనేయ భజన మండలి అద్యక్షులు గన్ను నర్సింహారెడ్డి, గ్యాజంగి రాజేశం, బండారి మల్లేశం, గ్యాజంగి రాములు, బిల్ల మల్లేశం, బండారి శంకర్, బండారి వీరయ్య, ఎల్లెంకి మహేష్, బండారి శంకర్, పొన్నం రాజు, రేగుల బాలరాజు, బండారి ఆంజనేయులు, ఎల్లెంకి లావణ్య, రేగుల మల్లమ్మలు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

చొప్పదండి ప్రభాతవార్త: ఆలయాల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి నిధులను మంజూరు చేసారు. ఈ మేరకు చొప్పదండి శాసన సభ్యులు సుంకె రవిశంకర్ తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ నేపథ్యంలో చొప్పదండి పట్టణంలోని అతి ప్రాచీనమైన శివకేశవ ఆలయా అభివృద్ధికి 10 లక్షలు, మండల పరిధిలోని చాకుంట గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి 10 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, బిఆర్ఎస్ పట్టణశాఖ అద్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు, ఆలయ అర్చకులు జానగామ సత్యనారాయణ, జానగామ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సోషల్ ఒలంపియాడ్‌లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:
ఇటీవల ఎస్ఓఎఫ్ ఒలంపియాడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ ఒలంపియాడ్స్ పరీక్షలో స్థానిక నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో 5వ స్థానాన్ని, జోనల్ స్థాయిలో 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు. ఈ అంతర్జాతీయ ఒలంపియాడ్స్‌లో దేశవ్యాప్తంగా 700 పాఠశాలలు పాల్గొనగా అందులో పారమిత పాఠశాల నుండి 4వ తరగతి చదువుతున్న మంచికట్ల వైష్ణవి, గొడిషాల వినీష జోనల్ స్థాయిలో 3వ స్థానాన్ని, అంతర్జాతీయ స్థాయిలో 5వ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. అలాగే రూ.1000 నగదు పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ స్థానాన్ని కైవసం చేసుకున్న విద్యార్థులను పారమిత పాఠశాల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, వినోదరావు, హనుమంతరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు, ఎస్ఓడి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# వంగాలను అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతా

## -ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి

*గుండాల (ప్రభాతవార్త):*

వంగాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడతామని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని వంగాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. వెనుకబడ్డ వంగాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. గ్రామంలో ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వంగాల నుంచి తుర్కలశాపురం గ్రామానికి వెళ్లే రోడ్డును బిటి రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేయడంతోపాటు గ్రామంలోని దళితులకు దళితబంధు పథకాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. పార్టీల తారతమ్యం లేకుండా అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ప్రతి ఒక్కరు వంగాల గ్రామంలో పాలుపంచుకోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని కొనియాడారు. మండలంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా వంగాల గ్రామం ముందు వరుసలో నిలవడం, అందుకు తోడుపడుతున్న సర్పంచ్ పాల అబ్బులు తోపాటు ఆయనకు సహకరిస్తున్న పాలకవర్గ సభ్యులను, ప్రభుత్వ అధికారులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. వంగాల కొండగడప గ్రామాల మధ్య నుంచి వెళ్లే బిక్కేరు వాగులో చెక్ డ్యాం నిర్మాణానికి నిధులు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. వంగాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే నిధుల వర్షం కురిపించారు. అంతకుముందు అంబాల గ్రామంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.



పాచిల్ల గ్రామపంచాయతీకి నూతనంగా మంజూరైన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేవారు. నూతనంగా మంజూరైన భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఎంపీపీ అమరావతి శోభన్, జడ్పిటిసి కోల్కొండ లక్ష్మీరాములు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి.ఖలీల్, ఎండిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ జ్యోతి, పంచాయతీరాజ్ శాఖ డివిజన్ ఇంజనీర్ హేమంత్, ఎస్ఐ డి.యాకన్న, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, మాజీ జెడ్పిటిసి మండడి రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, సర్పంచ్, ఫోరం కన్వీనర్లు దార చైదులు, బొంగు శ్రీశైలం ఎండిఓ శ్రీనివాసరావు, మార్కెట్ వైస్ చైర్మన్ మూల శ్రీనివాస్, సర్పంచ్‌లు తోటకురి రాధిక రాజు, బద్దం బాషిరెడ్డి, పాల అబ్బులు, పందుల రేఖ, మొసలి విజితారెడ్డి, జక్కుల బిక్షమయ్య ఎంపీటీసీలు కోర్నునరేష్, కుంచాల సుశీల అంజిరెడ్డి, పొన్నగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

## మానవుని మనుగడకు ఆదారం చెట్టు

*మాడ్గులపల్లి, జూలై 5 (ప్రభాతవార్త*

మానవుని మనుగడకు ఆధారం చెట్లని తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి పంపిణీ చేసిన ప్రతి మొక్కను నాటి సరంక్షించాలని మాడ్గులపల్లి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలి అన్నారు. బుధవారం మండలంలోని తోపుచర్ల గ్రామపంచాయితీలో తెలంగాణ హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మొక్కలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి పోరెండ్ల సునీత, జడ్‌పిహెచ్ఎస్, యూపిఎస్ ప్రధానోపాధ్యాయులు చాపల శ్రీనివాస్, సాంబశివారెడ్డి, అంగన్వాడీ టీచర్ చంద్రకళ, షేక్ హుస్సేన్; జరీనా బేగం,



బొమ్మపాలెం వెంకటయ్య, వల్లపుదాసు రాములు, బొడ్డు లింగయ్యయాదవ్, మారేపల్లి వెంకన్న, నన్నెబోయిన పద్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధి విద్యాశాఖ లక్ష్యం

*మిర్యాలగూడ రూరల్, జూలై 7 (ప్రభాతవార్త*

విద్యార్థుల సమగ్రాభివృద్ధి విద్యాశాఖ లక్ష్యమని మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలాజీనాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని గాంధీపార్క్, ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందిస్తున్నామని,, మిర్యాలగూడ మండల పరిధిలోని 9వేల మంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారన్నారు. తరగతి వారిగా అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచేందుకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమాన్ని అమలు పరుస్తున్నామని, విద్యార్థుల శారీరక వికాసానికి దోహదపడే క్రీడలకు కూడా ఒక పిరియడ్ కేటాయించి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎ.కరువ, మునగాల రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్

*నకిరేకల్, జూలై 05 (ప్రభాతవార్త :*

నకిరేకల్ పట్టణంలోని చంద్రహాస్ యువజన సభ్యుడు కందాళ సంపత్‌రెడ్డి మాతృమూర్తి కందాల యాదమ్మ అనారోగ్యంతో, నకిరేకల్ పవర్ లూమ్ సంఘం గౌరవ అధ్యక్షుడు దేవులపల్లి రాములు గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం వారి మృతదేహాలను కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ సందర్శించి సంతాపం తెలిపి నివాళులర్పించారు. యాదమ్మ కుటుంబానికి రూ.7 వేలు, రాములు కు టుం బానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, దేవులపల్లి వెంకన్న, గోలి బాస్కర్, రమేష్, శ్రీరాములు, అమ్మదాస్, శంకర్, కృష్ణ, యూసుఫ్, వంటెపాక సతీష్, నక్షత్, సతీష్ ఉన్నారు.

# బాసర త్రిపుల్‌ఐటికి ఎంపికైన సాయి

*మాడ్గులపల్లి, జూలై 5 (ప్రభాతవార్త*



ఎస్ఎస్‌సి 2023 పరీక్ష ఫలితాల్లో మండల టాపర్‌గా నిలిచిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పొట్ల సాయి బాసరలోని ట్రిపుల్ ఐటికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిం హనాయక్ తెలిపారు. సోమవారం ప్రకటించిన ట్రిపుల్ ఐటి విద్యార్థుల ఎంపిక జాబితాలో సాయి సీట్ పొందినట్లు ఆయన తెలిపారు. త్రిపుల్ ఐటి సీటు సాధించిన సాయిని ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు అభినందించారు. సాయి ట్రిపుల్ ఐటిలో సీటు సాధించడంపట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

# టిఎస్ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో డిఇఓకు వినతి

*మిర్యాలగూడ క్రైం, జూలై 7 (ప్రభాతవార్త*



విద్యారంగంలో నెలకొన్న పలు సమస్యలను తీర్చాలంటూ టిఎస్ఎస్ఎఫ్ అధ్వర్యంలో బుధవారం డిఇఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మచ్చ సైదులు మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభమై 25 రోజులు గడుస్తున్నప్పటికీ పాఠ్యపుస్తకాలు అందక విద్యార్థులు ఇబ్బందులుపడుతున్నారని, ప్రభుత్వం వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులందరికి పాఠ్య పుస్తకాలు,నోట్‌బుక్స్, యూనిఫామ్ తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టాలని, గుర్తింపు లేని పాఠశాలలను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సతీష్, సందీప్, అర్.రమేష్‌నాయక్, నూకపంగ కాశయ్య, శోభన్, అనుముల సైదులు, చిలుకల వెంకన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్‌పాస్ కౌంటర్ పున: ప్రారంభం

*నకిరేకల్, జూలై 05 (ప్రభాతవార్త :*



నకిరేకల్ మెయిన్ సెంటర్‌లోని బస్‌స్టాప్ నందు టిఎస్ఆర్‌టిసి సూర్యపేట డిపో ఆధ్వర్యంలో వికలాంగులు, విద్యార్థులకు నెల వారి సీజన్ టికెట్ ప్రతి రోజు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఇవ్వనున్నట్లు కంట్రోలర్ ఎంఎ మన్నన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. 20 రోజులకు డబ్బులు చెల్లించి ఎంఎస్‌టి టికెట్‌తో నెల మొత్తం ప్రయాణించవచ్చని తెలిపారు.

# ఐఐఐటి సీటు సాధించిన విద్యార్థులను అభినంధించిన ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, జూలై 5 (ప్రభాతవార్త*

మంగళవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు త్రిపుల్ ఐటిలో సీట్లు సాధించారు. సీటు సాధించిన విద్యార్థులు ఎం.శ్రుతి, ఆర్.అనిల్, ఎం.మాగేష్‌లను,పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందిని కొండమల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీపతిరావు, లోక్యానాయక్, నరసింహ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దొంగ హామీలను ప్రజలు నమ్మరు

## -రాష్ట్రాన్ని పాలించే సత్తా బీజేపీకి లేదు
## -రాష్ట్రంలో బలమైన పార్టీ బిఆర్ఎస్
## -బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్



*మానకొండూర్, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను, మాయమాటలను నమ్మరని సుడా చైర్మన్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు అన్నారు. బుధవారం మండలంలోని ముంజంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ ముఖ్య కార్యకర్తల సమన్వయ సమావేశం సర్పంచ్ రామంచ గోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణారావు పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో పాలించే సత్తా బీజేపీకి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలించే రాష్ట్రాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకే దొంగహామీలను ఇస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో బలమైన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు. ముంజంపల్లి గ్రామంలో ప్రతిఇంట ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకెళ్లి పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్ల పల్లెల్లోని వృద్ధులకు సమయానికి అందడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. షాదీముబారక్, కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లలకు అండగా నిలుస్తున్న గొప్ప నేత ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. రైతుల సంక్షేమం కోసం దేశంలో ఎక్కడలేని విధంగా అనేక పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేశారన్నారు. వర్షాలు లేని సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్ళు ఎత్తిపోతల పథకం ద్వారా పంటలకు సాగు నీరు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంట పడిందని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక పల్లెలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ పార్టీ నీట మునిగిన ఓడలాంటిదని ఎవరు ఆదరించడం లేదన్నారు. బీజేపీ పార్టీ కుమ్ములాటలతో రగిలిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎరుకల శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు ఆడప శ్రీనివాస్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇంచార్జ్ గుర్రం కిరణ్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు గౌస్, బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ దయ్యాల అనిల్‌గౌడ్, గ్రామ గొర్రెల పెంపకందారుల సహకార సంఘం అధ్యక్షుడు ఎల్బుగొండ లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, నారాయణరెడ్డి, కాసం బ్రహ్మారెడ్డి, బాలెంకి మల్లేశం, అనంతరెడ్డి, కొత్తకొండ లక్ష్మణ్, ఎల్బుగొండ మొగిలి, కుక్క శ్రీనివాస్, గాజర్ల మల్లారెడ్డి, రామలక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్షర చిట్‌ఫండ్స్‌పై జగిత్యాల ఎస్పీ భాస్కర్‌కు ఫిర్యాదు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



అక్షర చిట్‌ఫండ్ వారు మోసాలకు పాల్పడుతున్నారని జగిత్యాల ఎస్పీ భాస్కర్‌కి అక్షర బాధితులు ఫిర్యాదు చేశారు. అక్షర చిట్‌ఫండ్ వారు చిట్టి డబ్బులు అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఫిర్యాదు చేశారు. జగిత్యాల బ్రాంచ్‌లో మేనేజర్‌ని డబ్బులు అడిగితే నేను ఏమి చేయాలని మేనేజర్ తిరుపతి చెపుతున్నాడని, ఇప్పటి వరకు గత యాడాది కింద చిట్టి ఎత్తిన వారికి కూడా డబ్బులు ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నారని, ఫోన్ చేస్తే ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేస్తలేరని బాధితులు వాపోతున్నారు.

# మిగిలిన అభివృద్ధి పనుల పూర్తికి మంత్రి హామి

## మంత్రిని కలిసిన రాష్ట్ర బీసీ సంఘం నాయకులు హన్మాండ్లు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*



సిరిసిల్ల నియోజకవర్గంలో చరిత్రలో చెప్పుకునే విధంగా అభివృద్ధి జరిగినట్లు కొనరి ఏమైన పనులు మిగిలితే అవి కూడా త్వరలోనే పూర్తిచేస్తానని మంత్రి కెటిఆర్ హామీ ఇచ్చినట్లు రాష్ట్ర బీసీ సంఘం నాయకులు పర్స హన్మాండ్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని మెట్రో భవన్‌లో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు. జిల్లాలోని పలు సామాజిక సమస్యలతో పాటు నియోజకవర్గ అభివృద్ధి పనుల విషయమై మంత్రితో చర్చించినట్లు వివరించారు. బీసీల సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే పరిష్కరిస్తానని మంత్రి హామి ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# పోషకాహార స్వచ్ఛతపై అవగాహన

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

న్యూట్రీషన్ డే పురస్కరించుకుని గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మజ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్‌వాడి టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి మాతృ శిశు మరణాలు లేకుండా, పోషకాహార నివారణ, రక్తహీనత లేని సమాజం నిర్మించాలని కోరారు. అందుకు తీసుకోవల్సిన పలు అంశాలపై వివరించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివరాత్రి నర్సింహులు, కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు బండ రమేష్, అంగన్‌వాడి టీచర్ భారతిలతో పాటు ఆశావర్కర్లు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



విహెచ్ఎస్ఎన్‌డిలో భాగంగా మండలంలోని పలు గ్రామాలలో పోషకాహార స్వచ్ఛత దినోత్సవాలు నిర్వహించారు.

# నూతన మార్కెట్ నిర్మాణానికి వేగవంతంగా పనులు

## తాత్కలిక మార్కెట్ షెడ్లను తొలగిస్తున్న గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు



*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించతలపెట్టిన మల్టీ మోడల్ ఇంటీగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు గంభీరావుపేట మండల కేంద్రంలో వేగవంతంగా జరుగుతున్నాయి. మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ భవనం, తాత్కలిక మార్కెట్ షెడ్లను బుధవారం తొలగించారు. గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు దగ్గరుండి పనులు పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 40వేల జనాభా అవసరాలకు సరిపడు కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. కోటి రూపాయల నిధులతో మండల కేంద్రంలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్కెట్ భవన నిర్మాణం రూపుదిద్దుకోనున్నట్లు వివరించారు. మార్కెట్ నిర్మాణం కోరకై రాష్ట్ర ఇంజనీర్ నిపుణులతో నమోనాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. నాలుగు నెలల్లో పనులు పూర్తయ్యేలా గుత్తెదారులతో మాట్లాడుతున్నట్లు పేర్కొన్నారు. నూతన మార్కెట్ నిర్మాణ పనులు చేపడుతున్న గ్రామ సర్పంచ్‌కు ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కలెక్టర్‌ను కలిసిన సింగరేణి ఆర్జీ 2 జిఎం

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:*

ఓసిపి 3 సమస్యలపై పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ బుధవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో కలిశారు. ఓసిపి 3 ప్రాజెక్ట్ విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణపై చర్చించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా గ్రామానికి సంబంధించిన భూ సేకరణ పనులు పూర్తి చేసి, బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కలెక్టర్‌ను కోరారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఎస్టేట్స్ అధికారి సురేష్‌బాబు ఉన్నారు.

# సోడా బండ్ల నిర్వహకులకు గొడుగుల పంపిణీ

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని పట్టణంలో సోడా బండ్లు నిర్వహిస్తున్న వారికి మంచికట్ల చారిటబుల్ ఫౌండేషన్, 26వ డివిజన్ కార్పొరేటర్ మంచికట్ల దయాకర్ బుధవారం ఉచితంగా గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను తెలుసుకున్నారు. సంఘానికి నీటి కోసం వాటర్ టిన్స్, వాటర్‌ప్లాంట్, ఇతర సమస్యలను తీరుస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జెడ్పీ చైర్ పర్సన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం

**-చొప్పదండి వేదికగా కీలక సమావేశం**

**-హాజరైన మెజారిటీ జెడ్పీటిసిలు**

**చొప్పదండి ప్రభాతవార్త:**
కరీంనగర్ జిల్లా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కునమల్ల విజయ్‌పై అవిశ్వాసం ప్రవేశపెడుతున్నట్లు విశ్వాసనీయ సమాచారం చొప్పదండి పట్టణంలోని ఒక గ్రామంలో గల ఫంకన్ హాల్‌లో కీలక సమావేశాన్ని బిఆర్ఎస్ నేతల సహాకారంతో జట్పిటిసిలు నిర్వహింనట్లు సమాచారం వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కునమల్ల విజయ్‌పై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టినందుకు జిల్లాలోని మెజారిటీ జెడ్పిటిసి సభ్యులు సమావేశమై అవిశ్వాసానికి తెరలేపినట్లు తెలిసింది. ఈ మేరకు ప్రజాప్రతినిధుల సహకారంతోనే ఈ కీలక సమావేశం నిర్వహింనట్లు తెలుస్తుంది. కరీంనగర్ జిల్లాలో మూడు మండలాలలో జడ్పి టిసిలుగా రిజర్వు స్థానాలు ఉన్నాయి. గతంలో జడ్పిటిసి ఎన్నికలు నిర్వహింన సందర్భంగా చొప్పదండి





జడ్పిటిసి మాచర్ల సౌజన్య, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రేసులో ఉండడంతో అప్పటి టిఆర్ఎస్ రాష్ట్ర మంత్రి ఈటల రాజేందర్ సహకారంతో ఇల్లందకుంట జడ్పిటిసి కునమల్ల విజయ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ సొంతం చేసుకున్నారు. ఈటెల రాజేందర్ గత కొద్ది కాలంగా జరిగిన పరిణామాలలో భాగంగా బిజెపిలో చేరడంతో కునమల్ల విజయకు సహకారాన్ని అందించేందుకు బిఆర్ఎస్ పార్టీలో ఎవరు లేనట్లు విశ్వాసనీయ సమాచారం ఈ నేపథ్యంలో చొప్పదండి జడ్పిటిసి మాచర్ల సౌజన్యను జిల్లా పరిషత్తు చైర్ పర్సన్‌గా నియామకం చేసేందుకు ప్రజాప్రతినిధుల సహకారంతో రంగం సిద్ధమైనట్లు విశ్వాసనీయ సమాచారం ఇందులో భాగంగానే బుధవారం చొప్పదండి మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో గల ఉమామహేశ్వర ఫంక్షన్ హాల్‌లో జిల్లాలోని మెజారిటీ శాసనసభ్యులు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి కీలక పరిణామాలు చోటు చేసుకోవాల్సి ఉంటుందో వేన్ హాల్‌లో జిల్లాలోని మెజారిటీ శాసనసభ్యులు సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో బిఆర్ఎస్ పార్టీలో ఎలాంటి కీలక పరిణామాలు చోటు చేసుకోవాల్సి ఉంటుందో వేచి చూడాల్సిందే.

# నేటి నుండి గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

**అధికారులకు సమ్మె నోటీస్ అందజేసిన కార్మికులు**

**వేతనాల పెంపు, సర్వీస్ క్రమబద్ధీకరణకు డిమాండ్**

**సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన**

**కరీంనగర్, ప్రభాతవార్త**
సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధమయ్యారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు, మండల పరిషత్ అధికారులకు సమ్మె నోటీసులు అందజేశారు. గత నాలుగు రోజులుగా ఆయా మండలాల్లో గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు సమ్మె నోటీస్‌లను అందజేస్తున్నారు. నేటి నుండి నిరవధిక సమ్మెను కొనసాగించనున్నారు. జీవో 60 ప్రకారం వేతనాలను పెంచాలని మల్టీపర్పస్ వర్కర్ల విధానం రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నేటి నుండి సమ్మె బాట పట్టనున్నారు. ఐడి యాక్టు 1947, సెక్షన్ 22 అనుసరించి సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 50 వేల మంది గ్రామపంచాయతీ సిబ్బంది పనిచేస్తున్నారు. పారిశుధ ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు. ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు గ్రామపంచాయతీల్లో విధులను నిర్వహిస్తున్నారు. పనికి గుర్తింపు లేకపోవడం, భద్రత కల్పించకపోవడం, కనీస వేతనాలు చెల్లించకపోవడం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించడం లేదు. దీంతో సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం నిలుపుకోలేదు. దీంతో తిరిగి సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యారు. పిఆర్‌సిలో నిర్ణయించిన బేసిక్ ప్రకారం పంచాయతీ సిబ్బందికి రూ. 19 వేలు వేతనం చెల్లించాలని జీవోలో పేర్కొన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లు, ఇతర ఫీల్డ్ సిబ్బందికి రూ. 19,500 వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కారోబార్, బిల్ కలెక్టర్లలను సిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా పదోన్నతులు కల్పించాలని కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయలేదు. గ్రామపంచాయితీ ఉద్యోగ, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి) సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ స్పందన కొరవడడంతో కార్మికులు, ఉద్యోగులు సమ్మెకు సిద ్ధమయ్యారు. 2011 జనాభా ప్రాతిపదికన 500 మందికి ఒక కార్మికుడిని నియమించి పనులు చేయిస్తున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికులను నియమించకపోవడంతో ఉన్న కార్మికులపై పనిభారం పడుతుంది. జీవో నెంబర్ 51 విడుదలకు ముందు పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలి. సమాన వేతనాలు ఇవ్వాలి. వేతనాలకు బడ్జెట్ ప్రభుత్వమే కేటాయించాలి. జీవో నెంబర్ 51 ప్రకారం మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రద్దు చేయాలని కోరినప్పటికీ ఫలిత ం లేకుండా పోతుంది. గ్రామపంచాయతీల్లో ట్రాక్టర్లను నడిపేందుకు ప్రత్యేక డ్రైవర్లు లేరు. ఉన్న కార్మికులతోనే డ్రైవింగ్ చేయిస్తున్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం లేదు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో కార్మికులు, ఉద్యోగులు నానా అవస్థలు పడుతున్నారు. వేతనాలు పెంచకపోగా సర్వీస్ క్రమబద్ధీకరణ జరగడం లేదు. దీంతో నేటి నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమె ్మ చేపట్టనున్నట్లు నోటీసులు అందజేసి సమ్మెకు సిద్దమవుతున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి






కుటుంబానికి రూ. 10 లక్షలు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు. ఆదాయం ఉన్న గ్రామపంచాయితీల్లో వేతనాలను పెంచాలంటున్నారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలంటున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక చట్టాలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయితీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇప్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్‌గా రూ. 5 లక్షలు ఇవ్వాలంటున్నారు. కార్మికులపై వేధింపులు, అక్రమ తొలగింపులు నిలిపివేయాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగులు నిరవధిక సమ్మె చేయనున్నారు. నేటి నుండి గ్రామాల్లో పనులు స్తంభించనున్నాయి. సమ్మె నోటీస్ ఇచ్చి వారం రోజులు గడిచినా ఈ విషయంలో ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడంతో నేటి నుండి గ్రామాల్లో పారిశుద్య పనులతో పాటు ఇతర పనులు స్తంభించనున్నాయి. ఈ సారి మా త్రం సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె కొనసాగిస్తామని కార్మికులు అంటున్నారు. ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోనుందో వేచి చూడాలి.